తెలంగాణ శాసనసభ
తెలుగు దినపత్రిక
దినపత్రికలో
అన్ని రకాల ప్రకటనలు
అడ్వర్టైజ్మెంట్స్ మరియు
వార్తల కోసం
సంప్రదించండి: 9100900931

TELANGANA SHASANA SABHA TELTEL/2016/68867

# తెలంగాణ శాసనసభ
తెలుగు దినపత్రిక

Published from Hyderabad,Rangareddy,Nalgonda,Mahabubnagar, Khammam,

తెలంగాణ | సంపుటి : 02 | సంచిక : 209 | ఎడిటర్ : పోలగోని రాజేష్ | శుక్రవారం 03 జనవరి - 2025 | పేజీలు : 8 | వెల : 04/-

## జనవరి 5 నుంచి
# రైతు భరోసా దరఖాస్తులు స్వీకరణ?



- సాగు చేసే ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వాలని నిర్ణయం
- ఐటీ చెల్లింపు, భూమి పరిమితిని పెట్టవద్దని అభిప్రాయపడిన కమిటీ
- రైతుల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని నిర్ణయం

**శాసనసభ / హైదరాబాద్ :** రైతు భరోసా కోసం తెలంగాణ ప్రభుత్వం త్వరలో దరఖాస్తులను స్వీకరించనుంది. రైతు భరోసాపై మంత్రివర్గానికి చేయాల్సిన సిఫార్సులపై చర్చించేందుకు కేబినెట్ సబ్ కమిటీ ఈరోజు సమావేశమైంది. ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. సాగు చేసే ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వాలని నిర్ణయించింది.రైతు భరోసాకు ఐటీ చెల్లింపు,భూమి పరిమితిని పెట్టవద్దని కమిటీ అభిప్రాయపడింది.

మిగతా »»4లో

## మోదీని కలిసిన దిల్జిత్ దొసాంజ్..
# రైతన్నల ఆగ్రహం



**శాసనసభ / హైదరాబాద్ :** నూతన సంవత్సరాదిని పురస్కరించుకుని ప్రముఖ గాయకుడు,నటుడు దిల్జిత్ దొసాంజ్. ప్రధానమంత్రి నరేంద్రమోదీని మర్యాద పూర్వకంగా కలిసిన సంగతి తెలిసిందే. పంజాబ్ సరిహద్దుల్లో నిరసన తెలుపుతున్న రైతన్నలు ఈ భేటీపై అనుమానాలు వ్యక్తంచేశారు.సింగర్ నిబద్ధతను ప్రశ్నించారు.గతంలో రైతు ఉద్యమానికి మద్దతుగా దొసాంజ్ తన గళాన్ని వినిపించారు. దీనిని ఉద్దేశించి పంజాబ్-హరియాణా సరిహద్దులోని ఖనౌరీ శిబిరం వద్ద ప్రస్తుతం నిరసన తెలుపుతోన్న రైతు నేత ఒకరు మాట్లాడుతూ..”దిల్జిత్ నిజంగా రైతుల గురించి ఆలోచిస్తుంటే.. దల్లేవాల్ జీకి సంఘీభావంగా ఇక్కడకు వచ్చి ఉండేవారు.మా ఆందోళనలు వినేవారు.

మిగతా »»4లో

## ‘మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా’
# సావిత్రి బాయి పూలే జయంతి



**శాసనసభ / హైదరాబాద్ :** మహిళలను అక్షరాస్యులను చేసేందుకు ఎంతో శ్రమించిన సావిత్రి బాయి పూలే జయంతిని రాష్ట్ర వ్యాప్తంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రతి ఏడాది నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా జనవరి 3న మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించుకోవాలని.. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు జారీ చేసినట్లు సీఎం తెలిపారు. సావిత్రి బాయి పూలే ఆశయాల సాధనకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. భారత సమాజంలో చరిత్రాత్మక మార్పునకు ఆమె పునాది వేశారన్నారు. మహిళల విద్యకు ప్రాధాన్యం కల్పించి, అణచివేయబడిన వర్గాలకు న్యాయం అందించేందుకు ఆమె జీవితాన్ని అర్పించారని సీఎం కొనియాడారు. లింగ వివక్ష, కుల అసమానతలపై ఆమె చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమన్నారు. సావిత్రి బాయి ఆశయాలను సాధించేందుకు ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు.

# కవిత జైలుకు వెళ్లి వచ్చారు...
## ఇక కేటీఆర్ జైలుకు వెళ్లడం ఖాయం

- కేసీఆర్ కుటుంబంలోని వారంతా నిజాయితీపరులైతే అన్ని కేసులు ఎందుకున్నాయని ప్రశ్న
- 2014కు ముందు కేసీఆర్ ఆస్తులెన్ని? ఇప్పుడెన్ని? అని నిలదీత
- కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి కేసీఆర్, హరీశ్ రావు తప్పు చేశారని ఆరోపణ




**శాసనసభ / హైదరాబాద్ :** ఢిల్లీ మద్యం పాలసీ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఇప్పటికే జైలుకు వెళ్లి వచ్చారని, ఫార్ములా ఈ-కార్ రేసులో కేటీఆర్ కూడా జైలుకు వెళతారని కాంగ్రెస్ నేత, ఎమ్మెల్యే కడియం శ్రీహరి సంచలన వ్యాఖ్యలు చేశారు.కేసీఆర్ కుటుంబంలోని వారంతా నిజాయితీపరులే అయితే ఒక్కొక్కరిపై అన్ని కేసులు ఎందుకు ఉన్నాయని ప్రశ్నించారు.2014లో బీఆర్ఎస్ అధికారంలోకి రాకముందు కేసీఆర్,

# రైతు భరోసాకు దరఖాస్తులు ఇవ్వాలా?
## ప్రభుత్వంపై కవిత ఆగ్రహం

- షరతులు, నిబంధనల పేరుతో అన్నదాతకు సున్నం పెట్టే ప్రయత్నమని మండిపాటు
- ఎలాంటి నిబంధనలు లేకుండా రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్
- కేసీఆర్ రైతాంగాన్ని కడుపులో పెట్టుకొని చూసుకున్నారన్న కవిత




**శాసనసభ / హైదరాబాద్ :** రైతు భరోసా పథకానికి కూడా దరఖాస్తులు స్వీకరించాలని ప్రభుత్వం నిర్ణయించడం దారుణమని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. రైతు భరోసాకు నిబంధనలు పెట్టవద్దని ఆమె డిమాండ్ చేశారు. గురువారం తన నివాసంలో జరిగిన బోధన్ నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ...

# స్థానిక సంస్థలపై..
## మంత్రి పొన్నం ఫోకస్



**శాసనసభ / హైదరాబాద్ :** స్థానిక సంస్థల ఎన్నికలపై రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఫోకస్ పెట్టారు. అందులో భాగంగానే గత రెండురోజులుగా హు స్నాబాద్ నియోజక వర్గంలోని పలు మండలాల్లోని పార్టీ ముఖ్య నేతలు, ప్రజాప్రతినిధులతో సమావేశాలు నిర్వహిస్తూ దిశా నిర్దేశిస్తున్నారు.గురువారం సైతం హుస్నాబాద్ నియోజక వర్గంలోని చిగురుమామిడి, సైదాపూర్, తదితర మండలాల్లో కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరిస్తూ ముందుకు సాగు తుందని అన్నారు.

మిగతా »»4లో

## చైనాలో మరో కొత్త వైరస్ కలకలం



చైనాలో మరో కొత్త వైరస్ కలకలం రేపుతోంది.ప్రపంచాన్ని వణించిన కరోనావైరస్ మహమ్మారికి పుట్టినల్లయిన చైనా.. ఇప్పుడు మరో మహమ్మారిని సృష్టించినట్లు తెలుస్తోంది.ప్రపంచాన్ని వణించిన కరోనావైరస్ మహమ్మారికి పుట్టినల్లయిన

మిగతా »»4లో

# కవితపై టీపీసీసీ అధ్యక్షుడు ఫైర్..
## ఉనికి కోసమే పోరాటం అంటూ ఆగ్రహం



**శాసనసభ / హైదరాబాద్ :** బీసీ రిజర్వేషన్ కల్పించి స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ధర్నా నిర్వహించడానికి సన్నద్ధం అవుతున్నారు.జనవరి 3వ తేదీన సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఇందిరా పార్కు వద్ద ఎమ్మెల్సీ కవిత ధర్నా నిర్వహించనున్నారు.

మిగతా »»4లో

## ఆ రైతులకు ఏమైనా అయితే..
# బాధ్యత భాజపాదే: కేజ్రీవాల్



**ఢిల్లీ / శాసనసభ :** పంజాబ్ సరిహద్దులో నిరసన తెలుపుతోన్న రైతులకు ఏదైనా జరిగితే అందుకు భాజపాదే బాధ్యత అని ఆమ్ఆద్మీ పార్టీ అధినేత, దిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ అన్నారు.రద్దు చేసిన మూడు వ్యవసాయ చట్టాలను దొడ్డిదారిలో ప్రవేశపెట్టేందుకు కేంద్రం సిద్ధమవుతోందని ఆరోపించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ఆ విషయమై అభిప్రాయాల సేకరణకు అన్ని రాష్ట్రాలకు కొత్త పాలసీకాపీలు పంపారని పేర్కొన్నారు. ‘నేషనల్ పాలసీ ఫ్రేమ్‌వర్క్ ఆన్ అగ్రికల్చర్ మార్కెటింగ్’ ముసాయిదా పాలసీని కేంద్రం ప్రకటించింది. దీనిని ఉద్దేశించే కేజ్రీవాల్ మాట్లాడారు.

మిగతా »»4లో

## అక్రిడిటేషన్‌ల జారీకి కొత్త నిబంధనలు రానున్నాయి.

**శాసనసభ / హైదరాబాద్ :** మీడియా అక్రిడిటేషన్‌ల జారీకి కొత్త నిబంధనలు రానున్నాయి. ఇటీవల ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిటీ 45 రోజుల్లో ఆరు సార్లు మీటింగ్ లు నిర్వహించుకొని కొత్త గైడ్ లైన్స్ ను రూపొందించాయి.వీటిని ప్రభుత్వం పరిశీలించి తుది నిర్ణయం తీసుకోనున్నది. స్పెషల్ కమిటీ తయారు చేసిన ఆ రిపోర్టును గురువారం ఐ అండ్ పీఆర్ కమిషనర్ హరీష్, మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డిలు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి అందజేశారు. ఇదిలా ఉండగా, మీడియా అక్రిడిటేషన్ కార్డుల పంపిణీకి స్పష్టమైన మార్గదర్శకాలు ఉండాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు మీడియా



అకాడమీ చైర్మన్ అధ్యక్షతన ఓ ప్రత్యేక కమిటీని వేసింది. ఇందులో కే శ్రీనివాస్, అమెర్ అలీఖాన్, అంకం రవి, రవికాంత్ రెడ్డి, నరహరిలు మెంబర్లు గా ఉన్నారు. ఈ కమిటీలు సుదీర్ఘంగా అధ్యయనం చేసి రూల్స్ ఫ్రేమ్ చేసినట్లు అధికారులు ప్రకటించారు.

## స్త్రీ విద్యకు సావిత్రీభాయి పూలే కృషి:
## బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

**శాసనసభ / హైదరాబాద్ :** బహుజనులను కట్టడిచేసే సామాజిక సంప్రదాయ నిర్బంధాలను తొలగించి బడుగుల అభ్యున్నతికై, స్త్రీ విద్యకై తన జీవితాన్ని ధారపోసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కొనియాడారు.గురువారం మీడియా ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 3న సావిత్రీ భాయి పూలే జయంతిని పురస్కరించుకొని ఆమె చేసిన సామాజిక కృషిని, స్త్రీ జాతి ఔన్నత్యం కోసం, అణచివేయబడిన కులాల స్వేచ్ఛ కోసం కోసం మహాత్మా జ్యోతిరావు సావిత్రిబాయి పూలే దంపతుల త్యాగాలను స్మరించుకున్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా, మెజారిటీ



ప్రజల జీవన విధానం మరింత గుణాత్మకంగా మార్పు చెందటానికి, వారి హక్కులు కాపాడబడటానికి, త్యాగాలు చేసిన మహనీయుల్లో మహాత్మా పూలే దంపతులు ముందువరుసలో వుంటారని తెలిపారు.

మిగతా »»4లో

# సిరియా మాజీ అధ్యక్షుడు.. అసద్‌పై రష్యాలో విష ప్రయోగం?



శాసనసభ / హైదరాబాద్ : సిరియాలో ఇటీవల పరిణామాల నేపథ్యంలో మాజీ అధ్యక్షుడు బషర్ అల్-అసద్ స్వదేశాన్ని వీడి రష్యాలో ఆశ్రయం పొందుతున్న విషయం తెలిసిందే.ఈ క్రమంలో ఆయనపై విష ప్రయోగం జరిగినట్లు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. తీవ్ర దగ్గుతోపాటు ఊపిరి తీసుకోవడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు సమాచారం.డిసెంబర్ 29న అసద్ అనారోగ్యం బారినపడినట్లు వార్తలు వచ్చాయి. తొలుత ఆయన ఆరోగ్య పరిస్థితి క్షీణించడంతో వెంటనే చికిత్స అందించినట్లు తెలుస్తోంది. వైద్య పరీక్షల్లో విషపదార్థాల ఆనవాళ్లు కనిపించాయని, ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగానే ఉందని సమాచారం. ఈ విషయానికి సంబంధించి దర్యాప్తు కూడా కొనసాగుతోందని రష్యా నిఘా విభాగ మాజీ అధికారి సోషల్ మీడియా ఖాతాలో పేర్కొన్నారు. అయితే, దీనిపై రష్యా అధికారుల నుంచి అధికారికంగా ఎటువంటి ప్రకటన రాలేదు. తిరుగు బాటుదళాలు సిరియా రాజధాని డమాస్కస్‌ను ఆక్రమించుకోవడంతో అధ్యక్షుడు బషర్-అల్-అసద్ దేశాన్ని విడిచివెళ్లారు. ఆయన తన కుటుంబ సభ్యులతో కలిసి రష్యాకు పారిపోయారు. అదే సమయంలో అసద్ ప్రయాణిస్తున్న విమానాన్ని రెబల్స్ కూల్చివేసినట్లు సోషల్ మీడియాలో ప్రచారమైంది. చివరకు అసద్‌కు రాజకీయ ఆశ్రయం కల్పించినట్లు రష్యా అధికారికంగా ప్రకటించింది.అసద్ వ్యక్తిగత జీవితం గురించి ఓ విషయం ఇటీవల వెలుగులోకి వచ్చింది. అసద్ నుంచి ఆయన భార్య విడాకులు కోరినట్లు తెలుస్తోంది. అసద్ భార్య పేరు అస్మా లండన్‌లో సిరియన్ తల్లిదండ్రులకు జన్మించిన ఆమె అక్కడే పెరిగారు. 2000 సంవత్సరంలో సిరియాకు వచ్చారు. ఆ ఏడాదే అసద్‌ను వివాహం చేసుకున్నారు. తర్వాత నుంచి ఆ దేశ మొదటి మహిళగా కొనసాగారు.

# ₹260 కోట్ల ఐపీఓకు ₹41,459 కోట్ల బిడ్లు.. ఇండోఫార్మ్ పబ్లిక్ ఇష్యూకు భారీ స్పందన




శాసనసభ / హైదరాబాద్ : ట్రాక్టర్లు, క్రేన్లు, ఇతర వ్యవసాయ పరికరాలను తయారుచేసే ఇండో ఫార్మ్ ఎక్విప్‌మెంట్ పబ్లిక్ ఇష్యూకు (%ఖా%) అనూహ్య స్పందన లభించింది.గురువారంతో సబ్‌స్క్రిప్షన్ గడువు ముగియగా.. 227.57 రెట్లు ఓవర్ సబ్‌స్క్రైబ్ అయ్యింది. మొత్తం రూ.260 కోట్ల ఐపీఓలో భాగంగా 84.70 లక్షల షేర్లు అందుబాటులో ఉంచారు. మొత్తం 192 కోట్ల షేర్లకు బిడ్లు దాఖలయ్యాయి.ఇప్పటికే యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.78 కోట్లు సమీకరించిన ఈ సంస్థ.. సబ్‌స్క్రిప్షన్‌లో భాగంగా తొలిరోజు (మంగళవారం) 17.70 రెట్ల బిడ్లు అందుకుంది. చివరి రోజు పూర్తయ్యేసరికి నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల కోటా 501.65 రెట్లు ఓవర్ సబ్‌స్క్రైబ్ అయ్యింది. ఇక క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ బయ్యర్ల కోటా 242.40 రెట్లు ఓవర్ సబ్‌స్క్రైబ్ అయ్యింది. రిటైల్ పోర్షన్ 101.64 రెట్లు సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. రూ.260 కోట్ల ఐపీఓకు రూ.41,459 కోట్ల విలువైన బిడ్లు దాఖలు కావడం విశేషం. మొత్తం 54.16 లక్షల దరఖాస్తులు వచ్చాయి.బ్లింకిట్ కొత్త సేవలు.. 10 నిమిషాల్లోనే అంబులెన్స్ ఇష్యూలో భాగంగా ఒక్కో షేరు ధరల శ్రేణిని రూ.204-215గా కంపెనీ నిర్ణయించింది. 86 లక్షల ఈక్విటీ షేర్లను ఫ్రెష్‌గా జారీ చేయగా.. మరో 35 లక్షల షేర్లను ప్రమోటర్ రణ్‌బీర్ సింగ్ ఖద్వాలియా విక్రయించారు. ఫ్రెష్ ఇష్యూ ద్వారా సమీకరించిన నిధులను పిక్ అండ్ క్యారీ క్రేన్స్ తయారీ కర్మాగారం సామర్థ్యాన్ని పెంచడం, రుణాల చెల్లింపులు, కంపెనీకి చెందిన ఎన్‌బీఎఫ్‌సీ బరోటా ఫైనాన్స్‌లో పెట్టుబడులు, మూలధన అవసరాలకు కంపెనీ వినియోగించనుంది. జనవరి 7న మంగళవారం బీఎస్ఈ, ఎన్ఎస్ఈలో ఈ కంపెనీ లిస్ట్ కానుంది.

# ఫుడ్ పార్సిల్ చేస్తే.. రూ. కోటికి పైగా పోయాయ్..!



సైబర్ నేరగాళ్లు రోజురోజుకి పేట్రేగిపోతున్నారు. అమాయకులను లక్ష్యంగా చేసుకుని ఎక్కువ మొత్తంలో నగదు కాజేస్తున్నారు.అప్రమత్తంగా ఉండాలంటూ అధికారులు సూచిస్తున్నా కొందరు మాత్రం వారి వలలో చిక్కుకుపోతున్నారు. తాజాగా ఓ మహిళ రూ. కోటికి పైగా కోల్పోయింది.ముంబయికి చెందిన ఓ మహిళ (78) అమెరికాలో ఉంటున్న తన కుమార్తె కోసం కొన్ని ఆహార పదార్థాలతో పాటు మరి కొన్ని వస్తువులు పంపేందుకు ఓ కొరియర్ సర్వీసును సంప్రదించింది. కొరియర్ పంపిన తరువాతి రోజు అదే కంపెనీ నుంచి మాట్లాడుతున్నామంటూ ఓ వ్యక్తి ఆమెకి ఫోన్ చేశాడు. మీరు పంపించిన కొరియర్‌లో ఆహారంతో పాటు ఆధార్ కార్డు, గడువు ముగిసిన పాస్‌పోర్ట్‌లు, క్రెడిట్ కార్డులు, 2 వేల యూఎస్‌డీ నగదు, ఇతర వస్తువులు ఉన్నట్లు చెప్పారు.మనీలాండరింగ్‌కు పాల్పడుతున్నారంటూ ఆరోపించాడు. ఆమెను నమ్మించేందుకు మరో ఇద్దరితో కలిసి ఉన్నతాధికారుల్లా నాటకమాడారు. వీడియో కాల్స్‌లో ఆమెకు యూనిఫాంలో కనిపించి మరింత భయపెట్టారు. విచారణ పేరుతో మహిళతో పది రోజుల పాటు మాట్లాడారు. ఈ క్రమంలోనే ఆమె బ్యాంకు ఖాతా వివరాలు సేకరించారు. తమ ఖాతాల్లోకి మహిళ ఖాతాలో ఉన్న రూ. కోటిన్నరను బదిలీ చేయించారు.భారత్‌లో జన్మించిన 'శతకోటి చిన్నారి' ఏం చేస్తోందో తెలుసా?ఆ తర్వాత విషయాన్ని బాధితురాలు తన కుటుంబ సభ్యులకు వెల్లడించడంతో విషయం వెలుగులోకి వచ్చింది. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇలాంటి మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ క్రైమ్ విభాగం ప్రజలకు సూచించింది. అనుమానాస్పద కాల్స్, వస్తే తమకు ఫిర్యాదు చేయాలని కోరింది.

# చెరువుల ఆక్రమణ, ఎఫ్‌టీఎల్ నిర్ధరణపై హైకోర్టులో విచారణ




శాసనసభ / హైదరాబాద్ : హెచ్ఎండీఏ పరిధిలోని అన్ని చెరువుల ఎఫ్‌టీఎల్‌ను గుర్తించి నోటిఫికేషన్ జారీకి సంబంధించిన ప్రక్రియ ఏ దశలో ఉందో నివేదిక సమర్పించాలని ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.హెచ్ఎండీఏ పరిధిలోని రామమ్మ కుంటలో ఎఫ్‌టీఎల్ పరిధిలో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజం, హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ నిర్మాణాలు చేపట్టడంపై ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. ఈ పిటిషన్‌పై విచారణ సందర్భంగా హెచ్ఎండీఏ పరిధిలోని అన్ని చెరువుల ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లకు సంబంధించిన అంశాన్ని ప్రత్యేకంగా విచారణ చేపడతామంటూ సుమోటో పిటిషన్‌గా ధర్మాసనం స్వీకరించింది.ఈ సుమోటో పిటిషన్ పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే, జస్టిస్ జె.శ్రీనివాసరావులతో కూడిన ధర్మాసనం మరోసారి విచారణ చేపట్టింది. హెచ్ఎండీఏ పరిధిలో 3,342 చెరువులున్నాయని ప్రభుత్వ న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఇందులో 2,793 చెరువులకు ఎఫ్‌టీఎల్ గుర్తింపునకు ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసినట్లు తెలిపారు. 708 చెరువులకు ఎఫ్‌టీఎల్ గుర్తిస్తూ తుది నోటిఫికేషన్ జారీ చేసినట్లు తెలిపారు. హైకోర్టుకు అఫిడవిట్ దాఖలు చేసిన తరువాత మరో 57 చెరువులకు తుది నోటిఫికేషన్ జారీ చేసినట్లు తెలిపారు. మిగిలిన చెరువులకు ఎఫ్‌టీఎల్ నోటిఫికేషన్ జారీ చేయడానికి సంబంధించిన ప్రక్రియ కొనసాగుతోందన్నారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు సమర్పించడానికి కొంత గడువు కావాలని కోరారు. ఈ వివరాలను నమోదు చేసిన ధర్మాసనం తదుపరి విచారణను ఫిబ్రవరి 4వ తేదీకి వాయిదా వేసింది. పూర్తి వివరాలతో నివేదిక సమర్పించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది.

# రెస్టరంట్‌లో తిని వదిలేసిన ఫుడ్ నుంచి నూనె.. దాంతోనే కొత్త కస్టమర్లకు..!



శాసనసభ / హైదరాబాద్ : చైనాలోని ఓ రెస్టరంట్ వ్యవహరించిన తీరు విస్తుగొలిపేలా చేస్తోంది. కస్టమర్లు మిగిల్చిన ఆహారం నుంచి నూనె సేకరిస్తున్నట్లు వెల్లడైంది.దాన్ని కొత్త నూనెలో కలిపేసి కస్టమర్లకు వడ్డిస్తున్నట్లు తేలింది. ఓ వినియోగదారుడు ఇచ్చిన సమాచారంతో రంగంలోకి దిగిన ఫుడ్ సేఫ్టీ అధికారులకు యాజమాన్యం నుంచి ఊహించని సమాధానం ఎదురైంది. తప్పును అంగీకరించిన హోటల్ యజమాని.. ఫుడ్ ఫ్లేవర్ కోసమే ఇలా చేస్తున్నట్లు చెప్పడం గమనార్హం.చైనాలోని సిచువాన్ ప్రావిన్సులో ఉన్న ప్రముఖ రెస్టరెంట్.. కస్టమర్లు మిగిల్చిన చిల్లీ ఆయిల్ సూప్స్, ఇతర ఆహార పదార్థాలను రీసైక్లింగ్ చేస్తోంది. దాని నుంచి నూనె సేకరించి సూప్‌లో కలిపి కొత్త కస్టమర్లకు వడ్డిస్తోంది. ఈ తతంగాన్ని అధికారుల దృష్టికి ఓ కస్టమర్ తీసుకెళ్లడంతో ఈ వ్యవహారం బయటపడింది. కస్టమర్లు మిగిల్చిన ఆహారంతో వీటిని తయారు చేస్తున్నట్లు నిర్ధరణ అయ్యింది. దానికి సలైవా ఆయిల్‌గా పేర్కొంటున్నట్లు తెలిసింది.ప్రేమకోసమై పాక్‌లో పడిన 'బాధల్' బాబు అత్యంత దారుణమైన రీతిలో నూనెలు సేకరించే విషయాన్ని రెస్టరంట్ యజమాని అంగీకరించాడు. ఈ ఏడాది సెప్టెంబర్ నుంచి ఇలా చేస్తున్నామని, కొత్త ఆయిల్‌తో కలిపి వంటలు చేస్తున్నామని చెప్పాడు. బిజినెస్ బాగా తగ్గిపోవడంతో వంటకాల రుచిని పెంచేందుకు ఇలా చేస్తున్నట్లు చెప్పడం గమనార్హం. దీంతో రీసైకిల్ చేసిన ఆయిల్‌ను సీజ్ చేసిన అధికారులు.. తదుపరి దర్యాప్తు కోసం స్థానిక పోలీసులకు కేసును బదిలీ చేశారు.చైనాలో రెస్టరంట్లలో మిగిలిపోయిన ఆహార పదార్థాల నుంచి ఆయిల్ సేకరించి.. తిరిగి హోటళ్లకే విక్రయిస్తున్న ఘటనలు గతంలోనూ వెలుగుచూశాయి. దీంతో చర్యలు తీసుకున్న అక్కడి ప్రభుత్వం.. 2009లో చైనా ఫుడ్ సేఫ్టీ చట్టాన్ని తీసుకువచ్చింది. మిగిలిపోయిన ఆహార పదార్థాలను నిషేధించిన చైనా, అలా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటోంది.భారీ జరిమానా, ఐదేళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉంది.

# తైవాన్‌కు ఆయుధాలు.. అమెరికా సంస్థలపై డ్రాగన్ కన్నెర్ర



వాషింగ్టన్: అమెరికా రక్షణ సంస్థలపై ఆంక్షలను తీవ్రతరం చేస్తూ చైనా ప్రతిదాడికి దిగుతోంది. తైవాన్‌కు వాషింగ్టన్ సాయం అందిస్తుండటం గుర్రుగా ఉన్న డ్రాగన్..ఆ దేశంలో కార్యకలాపాలు సాగిస్తున్న పలు అమెరికా సంస్థలపై ఆంక్షలు విధిస్తోంది. వారం రోజుల క్రితమే 7 సంస్థలపై చర్యలకు దిగిన చైనా.. తాజాగా మరో 10 కంపెనీలను ఆ జాబితాలో చేర్చింది. మరికొన్ని సంస్థలకు జరిమానా విధించింది. ఈ మేరకు చైనా వాణిజ్యశాఖ ఓ ప్రకటన విడుదల చేసింది.తైవాన్‌కు రక్షణ ఉత్పత్తులు విక్రయించిన కారణంగా అమెరికాకు చెందిన 10 సంస్థలను విశ్వసనీయత లేని కంపెనీల జాబితాలోకి చేర్చినట్లు ప్రకటనలో పేర్కొంది. తైవాన్ విషయంలో అమెరికాతో విభేదాలు తలెత్తిన తర్వాత చైనా ఇప్పటి వరకు 17 సంస్థలు, 28 ఇతర విభాగాలపైన చర్యలు తీసుకుంది. తాజాగా ఆంక్షలు విధించిన జాబితాలో లాక్‌హీడ్ మార్టిన్, రేథియాన్, జనరల్ డైనమిక్స్ లాంటి అంతర్జాతీయ రక్షణ ఉత్పత్తుల సంస్థలు ఉన్నాయి. ఇకపై ఈ సంస్థలు చైనా కేంద్రంగా ఎగుమతులు, దిగుమతులు సాగించడం కుదరదని తేల్చి చెప్పింది. అంతేకాకుండా ఆయా సంస్థలు తమ దేశంలో పెట్టుబడులు పెట్టేందుకు వీలులేదని స్పష్టం చేసింది. ఆంక్షలకు గురైన సంస్థల సీనియర్ ప్రతినిధులు కూడా దేశంలోకి రాకుండా చర్యలు చేపట్టినట్లు తెలిపింది.తైవాన్ తమ దేశంలో భాగమని బీజింగ్ ఎప్పటినుంచో వాదిస్తోంది. ఇటీవల తైవాన్‌పై బీజింగ్ తీవ్ర ఒత్తిడి తీసుకొస్తోంది. ద్వీపదేశమైన తైవాన్‌కు ప్రపంచ దేశాలతో ఎలాంటి సంబంధాలు లేకుండా చేసేందుకు బీజింగ్ ప్రయత్నిస్తోంది. గతేడాది మే నెలలో తైవాన్ అధ్యక్షుడిగా లాయ్ చింగ్ తె ఎన్నికైన తర్వాత ఆ దేశ ప్రాదేశిక జలాల్లో చైనా ఇప్పటివరకు మూడుసార్లు భారీ సైనిక విన్యాసాలు చేపట్టింది.ఈ ఉద్రిక్తతల నేపథ్యంలో తైవాన్‌కు భారీ స్థాయిలో రక్షణసాయం అందించేందుకు అమెరికా ముందు కొచ్చింది. దాదాపు 571.3 మిలియన్ డాలర్ల రక్షణ సాయంతో పాటు 265 మిలియన్ డాలర్ల విలువైన మిలటరీ ఆయుధాలను విక్రయించేందుకు అగ్రరాజ్యం అంగీకరించింది. ఇది బీజింగ్‌కు ఆగ్రహం తెప్పించింది. ఈ క్రమంలోనే చైనాలోని అమెరికాకు చెందిన పలు సంస్థలపై ఆంక్షలు విధిస్తూ ఎదురుదాడికి దిగుతోంది.

# ప్రేమకోసమై పాక్‌లో పడిన 'బాధల్' బాబు



ఫేస్‌బుక్‌లో పరిచయమైన ఓ అమ్మాయిని పెళ్లి చేసుకునేందుకు పాకిస్థాన్‌లోకి ప్రవేశించిన భారత యువకుడిని అక్కడి పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే.అయితే, ఇదే అంశంపై అమ్మాయిని పోలీసులు విచారించగా.. అతడిని పెళ్లి చేసుకోవడం ఇష్టం లేదని చెప్పడం గమనార్హం.ఉత్తర్‌ప్రదేశ్‌లోని అలీగఢ్‌కు చెందిన 30 ఏళ్ల బాదల్ బాబుకు పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రావిన్సుకు చెందిన సారా రాణి (21)తో ఫేస్‌బుక్‌లో పరిచయం ఏర్పడింది. అది క్రమంగా ప్రేమగా మారింది. అమ్మాయిని వివాహం చేసుకోవాలని భావించిన బాబు.. అక్రమంగా సరిహద్దు దాటి మండి బహుద్దీన్ ప్రాంతంలోని అమ్మాయి గ్రామానికి చేరుకున్నాడు. అక్కడే పోలీసులు అతడిని అరెస్టు చేశారు.పాఠ్య పుస్తకాల్లో చరిత్ర మార్చేస్తున్న బంగ్లాదేశ్..!ఇదే అంశంపై సారా రాణి స్టేట్‌మెంట్‌ను అక్కడి పోలీసులు రికార్డు చేశారు. బాబుతో రెండున్నరేళ్లుగా పరిచయం ఉన్న మాట వాస్తవమేనని అంగీకరించింది. కానీ, అతడిని వివాహం చేసుకోవడం తనకు ఇష్టం లేదని చెప్పినట్లు పంజాబ్ పోలీసు అధికారి నజీర్ షా వెల్లడించారు. అయితే, బాదల్, రాణిలు సమావేశమయ్యారా? అని మీడియా ప్రశించగా.. దానిని తాను ధ్రువీకరించలేనని అన్నారు. మరోవైపు అక్కడి నిఘా సంస్థలు కూడా యువతి తల్లిదండ్రులను ఇదే అంశంపై ఆరా తీసినట్లు సమాచారం.

# ఏమిటీ పిగ్ బుచరింగ్?.. గృహిణులు, విద్యార్థులు లక్ష్యంగా సైబర్ మోసాలు



నిరుద్యోగ యువత, గృహిణులు, విద్యార్థులు, పేదలను లక్ష్యంగా చేసుకొని 'పిగ్ బుచరింగ్ స్కామ్' లేదా 'ఇన్వెస్ట్‌మెంట్ స్కామ్'గా పిలిచే సైబర్ మోసాలు భారీగా పెరిగాయని కేంద్ర హోంశాఖ తాజా నివేదిక వెల్లడించింది.వీటి ద్వారా నిత్యం ప్రజలు భారీ స్థాయిలో నష్టపోతున్నారని తెలిపింది. ఈ మోసాల కోసం సైబర్ నేరగాళ్లు గూగుల్ వేదికలను విస్తృతంగా వాడుకొంటున్నారని పేర్కొంది. "విదేశాల నుంచి లక్షిత ప్రకటనలు ఇచ్చేందుకు గూగుల్ అడ్వర్టైజ్ మెంట్ ప్లాట్‌ఫామ్ సౌలభ్యంగా ఉంటోంది. పిగ్ బుచరింగ్ స్కామ్ లేదా ఇన్వెస్ట్‌మెంట్ స్కామ్‌గా పిలిచే ఈ తరహా మోసాలు ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్నాయి. భారీ స్థాయిలో మనీలాండరింగ్‌తోపాటు సైబర్ బానిసత్వం ఘటనలు కూడా చోటుచేసుకుంటున్నాయి" అని తాజా నివేదిక పేర్కొంది.భారత్‌లో జన్మించిన 'శతకోటి చిన్నారి' ఏం చేస్తోందో తెలుసా?భారత్‌లో సైబర్ నేరగాళ్లు వాట్సప్‌ను ఉపయోగించి భారీ స్థాయిలో మోసాలకు పాల్పడుతున్నట్లు తాజా నివేదిక వెల్లడించింది. రుణాలను ఇస్తామంటూ ఫేస్‌బుక్ వంటి వేదికల ద్వారా లింకులను వ్యాప్తి చేస్తున్నారని పేర్కొంది. అయితే, ఈ తరహా మోసాలను ముందుగానే గుర్తించి తక్షణమే చర్యలు తీసుకునేందుకు కేంద్ర హోంశాఖ ఆధ్వర్యంలోని ఇండియన్ సైబర్ క్రైం కోఆర్డినేషన్ సెంటర్ గూగుల్, ఫేస్‌బుక్ వంటి టెక్ సంస్థలతో కలిసి పనిచేస్తున్నట్లు వెల్లడించింది.తేలికగా మోసపోయే వ్యక్తులను సైబర్ నేరగాళ్లు లక్ష్యంగా చేసుకొంటారు. అటువంటి వారిలో విశ్వాసం కలిగించేలా మాట్లాడుతూ పరిచయం పెంచుకుంటారు. అనంతరం క్రిప్టోకరెన్సీలో లేదా మరో లాభదాయకమైన పథకంలో పెట్టుబడి పెట్టేలా ఒప్పించి.. చివరకు ఆ నగదును తస్కరిస్తారు. ఈ తరహా ఆన్‌లైన్ మోసాలనే పిగ్ బుచరింగ్‌గా వ్యవహరిస్తారు. పందులను వధించే ముందు కసాయి వాటికి మంచి ఆహారం అందించే కోణంలో ఈ పదం వ్యవహారంలోకి వచ్చింది. 2016లో తొలిసారిగా చైనా మొదలైనట్లు భావిస్తున్నారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఇటువంటి మోసాలు భారీగా పెరిగినట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి.

# వైద్యులు చనిపోయాడన్నారు.. స్పీడ్‌బ్రేకర్ 'బతికించింది..!'




ఓ 65 ఏళ్ల వ్యక్తికి గుండెపోటు వచ్చింది. ఆస్పత్రికి తీసుకెళ్తే మరణించాడని వైద్యులు చెప్పారు. మృతదేహాన్ని అంబులెన్స్‌లో తీసుకొస్తుండగా స్పీడ్ బ్రేకర్ వల్ల వాహనం ఓ చోట కుదుపునకు గురైంది.దీంతో అతడి శరీరంలో కదలికలు వచ్చి.. మళ్లీ బతికాడు. వినడానికి ఆశ్చర్యంగా ఉన్నా ఇది నిజమే. మహారాష్ట్రలోని కొల్హాపూర్‌లో చోటు చేసుకున్న ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్తే..కొల్హాపూర్‌నకు చెందిన పాండురంగ్ డిసెంబర్ 16న గుండెపోటుతో ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. అప్రమత్తమైన కుటుంబీకులు ఆయన్ని దగ్గర్లోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా పరిశీలించిన వైద్యులు మృతి చెందినట్లు ధ్రువీకరించారు. మరణవార్త తెలుసుకున్న బంధువులు అంత్యక్రియలకు ఏర్పాట్లు చేశారు. గ్రామస్థులంతా పాండురంగ్ ఇంటికి చేరుకొని మృతదేహం కోసం ఎదురు చూస్తున్నారు. ఆస్పత్రి నుంచి మృతదేహాన్ని అంబులెన్స్‌లో స్వగ్రామానికి తీసుకొస్తుండగా.. మధ్యలో ఓ స్పీడ్ బ్రేకర్ వచ్చింది. అది గమనించని డ్రైవర్.. వేగంగా వెళ్లిపోవడంతో వాహనం కుదుపునకు గురైంది. అంతే.. అతడి శరీరంలో చలనం మొదలైంది. చిన్నగా చేతులు కదపడం గమనించిన కుటుంబీకులు.. అదే అంబులెన్స్‌లో వేరే ఆస్పత్రికి తరలించారు.మనమంతా సిగ్గుపడాలి.. మద్రాస్ హైకోర్టు కీలక వ్యాఖ్యలు ఆయన గుండెకు యాంజియోప్లాస్టీ సర్జరీ నిర్వహించిన వైద్యులు ప్రాణాలు కాపాడారు. రెండు వారాల చికిత్స అనంతరం కోలుకున్న పాండురంగ్ సోమవారం ఇంటికి చేరుకోవడంతో కుటుంబ సభ్యుల ఆనందానికి అవధుల్లేవు. అయితే, తొలుత మరణించినట్లు చెప్పిన ఆస్పత్రి యాజమాన్యం మాత్రం ఈ ఘటనపై ఎలాంటి ప్రకటన చేయలేదు.

# 'రైతు భరోసా'పై కమిటీల పేరుతో కాలయాపన: మహేశ్వర్‌రెడ్డి



శాసనసభ / హైదరాబాద్: కౌలు రైతులు, రైతులకు రైతు భరోసా ఇవ్వకుండా కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్నారని భాజపా పక్షనేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. హైదరాబాద్‌లోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు."రైతు కూలీలకు రూ.12 వేలు ఇస్తామన్నారు. గతేడాది డిసెంబరు 28 నాటికే ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఎందుకు ఇవ్వలేదు? రైతులను ఆదుకునే చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు? రైతు కూలీలకు ఆర్థిక భరోసా దక్కకుండా అడ్డుకుంటున్నదెవరు?బడ్జెట్‌లో కేటాయింపులు చేశారు కానీ, ఇప్పటివరకు ఇవ్వలేదు. 15 లక్షల మంది రైతు కూలీలకు రూ.900 కోట్లు ఇస్తున్నామని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రకటించినా ఇప్పటికీ ఇవ్వలేదు. రైతు భరోసాపై సబ్ కమిటీ వేసి 5 నెలలు గడచినా.. విధివిధానాలు ఖరారు చేయలేదు. ఈ నెల 4న జరిగే కేబినెట్ భేటీలో రైతు భరోసాపై తుది నిర్ణయం తీసుకోవాలని భాజపా డిమాండ్ చేస్తోంది" అని మహేశ్వర్‌రెడ్డి తెలిపారు.

## లాలూ వ్యాఖ్యలు..దండం పెట్టిన నీతీశ్



శాసనసభ / హైదరాబాద్ : బిహార్ ముఖ్యమంత్రిగా నీతీశ్ కుమార్‌కు మాజీ ముఖ్యమంత్రి, ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ ఒక ఆఫర్ ఇచ్చారు.లాలూ ప్రసాద్ యాదవ్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. "నీతీశ్‌కుమార్‌కు మా తలుపులు తెరిచే ఉన్నాయి. ఆయన కూడా తన గేట్లు తెరవాలి. అప్పుడే రెండువైపుల నుంచి రాకపోకలు సులభతరం అవుతాయి" అని వ్యాఖ్యానించారు. ఈ మాటల గురించి నీతీశ్‌ను మీడియా ప్రశ్నించగా.. రెండు చేతులు జోడించి దండం పెట్టారు. ఏంటి అన్నట్టుగా ఓ చిరునవ్వు నవ్వారు.మోదీని కలిసిన దిల్జిత్ దొసాంజ్.. రైతన్నల ఆగ్రహం మిత్రపక్షాలను మార్చడం ద్వారా బిహార్‌లో సుదీర్ఘ కాలంగా అధికారంలో కొనసాగుతున్న నీతీశ్ కుమార్.. భాజపాకు వ్యతిరేకంగా జాతీయ స్థాయిలో 'ఇండియా' కూటమి ఏర్పాటులో కీలకంగా వ్యవహరించారు. పట్నా వేదికగా విపక్షాలను ఏకతాటిపైకి తీసుకురావడంలో ప్రధాన పాత్ర పోషించారు. అయితే, 'ఇండియా' కూటమి పదవి విషయంలో అసంతృప్తికి గురైన ఆయన తిరిగి ఎన్డీయేకు వచ్చి, గత ఏడాది తొమ్మిదోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు.ఇప్పుడు లాలూ వ్యాఖ్యలతో నీతీశ్ మళ్లీ కూటమి మారతారా..?అనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఆర్జేడీ అధినేత మాటలపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ కు ప్రశ్న ఎదురైంది. "లాలూ యాదవ్ కలలు ఎప్పటికీ కలల్లాగే మిగిలిపోతాయి. అవి ఎప్పటికీ తీరవు" అని బదులిచ్చారు.

## కొత్త ఏడాదిలో పథకాలపై మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చ



శాసనసభ /హైదరాబాద్ : రాష్ట్ర మంత్రివర్గ సమావేశం అనంతరం పాలనా అంశాలపై మంత్రులతో సీఎం చంద్రబాబుకాసేపు ముచ్చటించారు. కొత్త ఏడాదిలో అమలు చేయాల్సిన వివిధ పథకాలపై చర్చించారు.వచ్చే విద్యా సంవత్సరం నుంచి 'తల్లికి వందనం' అమలుతో పాటు రైతులు, మత్స్యకారులకు ఇచ్చే రూ.20వేల ఆర్థిక సాయంపైనా చర్చ జరిగింది. రైతులకు కేంద్రం ఇచ్చే ఆర్థిక సాయంతో పాటు రూ.20వేలు ఒకేసారి చెల్లించే అంశంపై చర్చించారు. వేట నిలిచిపోయిన సమయంలో మత్స్యకారులకు రూ.20వేలు చెల్లించే విషయంపైనా మంత్రులతో సీఎం చంద్రబాబు మాట్లాడారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లే బాధ్యత మంత్రులపై ఉందని చంద్రబాబు అన్నారు. ఈనెల 8న విశాఖలో ప్రధాని మోదీ పర్యటన, రోడ్‌షో విజయవంతం చేసేందుకు మంత్రులతో క్యాబినెట్ సబ్ కమిటీ వేయాలని నిర్ణయించారు.

## సిరియా మాజీ అధ్యక్షుడు.. అసద్‌పై రష్యాలో విష ప్రయోగం?



శాసనసభ / హైదరాబాద్ : సిరియాలో ఇటీవల పరిణామాల నేపథ్యంలో మాజీ అధ్యక్షుడు బషర్ అల్-అసద్ స్వదేశాన్ని వీడి రష్యాలో ఆశ్రయం పొందుతున్న విషయం తెలిసిందే.ఈ క్రమంలో ఆయనపై విష ప్రయోగం జరిగినట్లు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. తీవ్ర దగ్గుతోపాటు ఊపిరి తీసుకోవడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు సమాచారం.డిసెంబర్ 29న అసద్ అనారోగ్యం బారినపడినట్లు వార్తలు వచ్చాయి. తొలుత ఆయన ఆరోగ్య పరిస్థితి క్షీణించడంతో వెంటనే చికిత్స అందించినట్లు తెలుస్తోంది. వైద్య పరీక్షల్లో విషపదార్థాల ఆనవాళ్లు కనిపించాయని, ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగానే ఉందని సమాచారం. ఈ విషయానికి సంబంధించి దర్యాప్తు కూడా కొనసాగుతోందని రష్యా నిఘా విభాగ మాజీ అధికారి సోషల్ మీడియా ఖాతాలో పేర్కొన్నారు. అయితే, దీనిపై రష్యా అధికారుల నుంచి అధికారికంగా ఎటువంటి ప్రకటన రాలేదు.తిరుగుబాటుదళాలు సిరియా రాజధాని డమాస్కస్‌ను ఆక్రమించుకోవడంతో అధ్యక్షుడు బషర్-అల్-అసద్ దేశాన్ని విడిచివెళ్లారు. ఆయన తన కుటుంబ సభ్యులతో కలిసి రష్యాకు పారిపోయారు. అదే సమయంలో అసద్ ప్రయాణిస్తున్న విమానాన్ని రెబల్స్ కూల్చివేసినట్లు సోషల్ మీడియాలో ప్రచారమైంది. చివరకు అసద్‌కు రాజకీయ ఆశ్రయం కల్పించినట్లు రష్యా అధికారికంగా ప్రకటించింది.అసద్ వ్యక్తిగత జీవితం గురించి ఓ విషయం ఇటీవల వెలుగులోకి వచ్చింది. అసద్ నుంచి ఆయన భార్య విడాకులు కోరినట్లు తెలుస్తోంది. అసద్ భార్య పేరు అస్మా లండన్‌లో సిరియన్ తల్లిదండ్రులకు జన్మించిన ఆమె అక్కడే పెరిగారు. 2000 సంవత్సరంలో సిరియాకు వచ్చారు. ఆ ఏడాదే అసద్‌ను వివాహం చేసుకున్నారు. తర్వాత నుంచి ఆ దేశ మొదటి మహిళగా కొనసాగారు.

## ఇంద్రజాల, మహేంద్రజాల మొక్కలు తరలిస్తున్న ఇద్దరి అరెస్ట్



ఒంగోలు: అరుదైన ఇంద్రజాల, మహేంద్రజాల మొక్కలను తరలిస్తున్న ఇద్దరిని డీఆర్ఐ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుంచి 9.8 కిలోల ఇంద్రజాల, 0.286 కిలోల మహేంద్రజాల మొక్కలు, 6 శంఖాలు స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు.నిందితులు ఇచ్చిన సమాచారంతో మొక్కలు సరఫరా చేసిన వ్యక్తిని ఒంగోలులో పోలీసులు అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి 6.64 కిలోల మొక్కలు స్వాధీనం చేసుకున్నారు. అంతరించిపోతున్న జాతుల్లో ఇంద్రజాల, మహేంద్రజాల మొక్కలు ఉన్నాయని అధికారులు తెలిపారు.

## నేను కోరుకుంటున్న చదువు పుస్తకాల్లో లేదు: డిప్యూటీ సీఎం పవన్



తనకు జీవితంలో నిలబడే ధైర్యాన్నిచ్చింది పుస్తకాలేనని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. విజయవాడ పుస్తక మహోత్సవ సంఘం (వీబీఎఫ్ఎస్) ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ క్రీడామైదానంలో ఏర్పాటు చేసిన 35వ పుస్తక మహోత్సవాన్నిఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ప్రారంభించారు.కృష్ణారావు రాసిన మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జీవిత చరిత్ర పుస్తకాన్ని డిప్యూటీ సీఎం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా చెరుకూరి రామోజీ రావు సాహిత్యక వేదికపై ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు."మా తల్లిదండ్రుల వల్ల పుస్తక పఠనం అలవాటైంది. రూ.కోటి ఇవ్వడానికి ఆలోచించను గానీ.. పుస్తకం ఇచ్చేందుకు మాత్రం ఆలోచిస్తా. పుస్తకం ఇవ్వాలంటే నా సంపద ఇచ్చినంత మథనపడతా. కొందరు పుస్తకాలు అడిగితే కొనిస్తా.. కానీ నా వద్ద ఉన్న పుస్తకాలు ఇవ్వను. పుస్తక పఠనం లేకపోతే జీవితంలో ఏమయ్యేవాడినో అనిపిస్తుంది. పుస్తకాలు ఉంటే ఉపాధ్యాయులు అవసరం లేదనిపించింది. ఇంటర్‌తోనే చదువు ఆపేసినా పుస్తకాలు చదవడం మాత్రం ఆపలేదు. ఇంటర్‌తోనే ఎందుకు ఆపేశానంటే చదవుకోలేక కాదు. .మార్కులు తెచ్చుకోలేక కాదు. బాగా చదివేవాడిని. నేను కోరుకుంటున్న చదువు పుస్తకాల్లో లేదు. క్లాస్ రూమ్‌లో లేదు. రవీంధ్రనాథ్ ఠాగూర్ స్కూల్‌కు వెళ్లకుండా ఇంటి వద్దే ఉండి నేర్చుకున్నారని విన్నాను. ఆయన ప్రేరణతో నేను కూడా అదే బాటలో నడవాలనుకున్నా""పీవీ నరసింహారావు జీవిత చరిత్ర పుస్తకం ఆవిష్కరించడం ఆనందంగా ఉంది. నాకు అవకాశం ఇచ్చిన కృష్ణారావుకి ధన్యవాదాలు. పీవీ గురించి మాట్లాడే అంత జ్ఞానం నాకు లేదు. సాహితీ వేత్తగా, రచయితగా పీవీ మహోన్నతులు. ఇక నుంచి నా ట్విట్టర్‌లో అప్పుడప్పుడు పుస్తకాలపై పోస్టు పెడతా. అభిమానులు ఓజీ అనే కన్నా శ్రీశ్రీ అంటే బాగుంటుంది. నేను మీకు ప్రాణం అయితే.. నాకు పుస్తకాలు ప్రాణం. ఇంతటి అభిమానం పొందానంటే నాకు పుస్తక పఠనమే కారణం. నాకు పుస్తకం చదివి అర్థం చేసుకోవడం తెలుసు. భగవంతుని ఆశీస్సులు ఉంటే ఒక పుస్తకం రాస్తా. సూర్య నాగేంద్రుని నిఘంటువు మళ్లీ ముద్రించాలని ఉంది. నేను కొంత భరిస్తా.. ప్రభుత్వం కూడా సహకారం ఇవ్వాలని కోరతా" అని పవన్ కల్యాణ్ తెలిపారు.కార్యక్రమంలో సాహిత్య అకాడమీ కార్యదర్శి కె.శ్రీనివాసరావు, 'ఈనాడు' సంపాదకులు ఎం.నాగేశ్వరరావు, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. జనవరి 2 నుంచి 12వ తేదీ వరకు రోజూ మధ్యాహ్నం 2 నుంచి రాత్రి 9 గంటల వరకు పుస్తక మహోత్సవం కొనసాగుతుందని వీబీఎఫ్ఎస్ కార్యదర్శి మనోహర్ నాయుడు తెలిపారు. ఈ ఏడాది 270 స్టాళ్లు ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు.పుస్తక మహోత్సవ ప్రాంగణానికి పిడికిటి రామకోటేశ్వరరావు, ప్రధాన సాహిత్య వేదికకు రామోజీ గ్రూప్ సంస్థల వ్యవస్థాపకులు రామోజీరావు, విద్యార్థుల కార్యక్రమాలు నిర్వహించే ప్రతిభా వేదికకు రతన్‌టాటా పేర్లు పెట్టినట్లు వీబీఎఫ్ఎస్ అధ్యక్షుడు కె.లక్ష్మయ్య వెల్లడించారు.

## మనమంతా సిగ్గుపడాలి..మద్రాస్ హైకోర్టు కీలక వ్యాఖ్యలు



తమిళనాడు రాజధాని చెన్నైలోని అన్నా యూనివర్సిటీ క్యాంపస్‌లో విద్యార్థినిపై లైంగిక దాడి కేసు ప్రకంపనలు సృష్టిస్తోంది.ఈ కేసు దర్యాప్తులో పోలీసుల తీరు, రాష్ట్రంలో నెలకొంటున్న పరిణామాలపై మద్రాస్ హైకోర్టు గురువారం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ ఘటనను ఒక హెచ్చరికగా భావించకుండా రాజకీయం చేస్తున్నారని మండిపడింది. విద్యార్థినిపై లైంగిక దాడికి నిరసనగా ఆందోళన చేపట్టేందుకు పోలీసులు అనుమతి నిరాకరించారంటూ పట్టలి మక్కల్ కట్చి పార్టీ.. హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది.దీనిపై విచారణ చేపట్టిన జస్టిస్ పి.వేల్‌మురుగన్ నేతృత్వంలోని ధర్మాసనం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ పిటిషన్‌లో రాజకీయ కోణం తప్ప.. బాధితురాలికి న్యాయం చేయాలన్న తపన కనిపించడం లేదని వ్యాఖ్యానించింది. కేవలం మీడియా దృష్టిని ఆకర్షించేందుకు రాజకీయ పార్టీలు నిరసనలను ఉపయోగించుకుంటున్నాయని, అందులో నిజాయితీ ఉండటంలేదని జస్టిస్ వేల్‌మురుగన్ అన్నారు. ఈ సందర్భంగా మీడియాపైనా ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు.ఇలాంటి విషయాల్లో బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. అలాగని, సమస్యలను రిపోర్టు చేయడం సరికాదనడం తన ఉద్దేశం కాదని చెప్పారు. కొన్ని విషయాల్లో మీడియా అనుసరిస్తున్న పద్ధతి సరికాదని వ్యాఖ్యానించారు. " కులం, మతం, స్త్రీ,పురుష వివక్ష తదితర అసమానతలు కొనసాగుతున్న ఈ కాలంలో జీవించి ఉండటం నాకు సిగ్గేస్తోంది. నిజంగా మనమంతా సిగ్గుపడాలి. గట్టిగా చెప్పాలంటే.. అలాంటి నేరాల్లో మనమంతా సహనిందితులమే" అని జస్టిస్ వేల్ మురుగన్ అన్నారు.అన్నా యూనివర్సిటీలో ఇంజినీరింగ్ చదువుతున్న ఓ విద్యార్థినిపై డిసెంబరు 23న రాత్రి జరిగిన లైంగిక దాడి తమిళనాట తీవ్ర చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. తన స్నేహితుడితో కలిసి వర్సిటీ ప్రాంగణంలో మాట్లాడుతుండగా అక్కడికి ఇద్దరు వ్యక్తులు వచ్చి..ఆమె స్నేహితుడిపై దాడికి పాల్పడ్డారు. అనంతరం ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డారు. ఆమెను ఫొటోలు తీసి, తమపై ఫిర్యాదు చేస్తే వాటిని సామాజిక మాధ్యమాల్లో పెడతామని బెదిరించారు. ధైర్యం చేసి బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విషయం వెలుగులోకి వచ్చింది. దీనిని తీవ్రంగా పరిగణించిన మద్రాసు కోర్టు.. ఈ కేసు దర్యాప్తునకు కేవలం మహిళా అధికారులతోనే ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఇప్పటికే ఏర్పాటు చేసింది. అంతేకాకుండా బాధితురాలికి రూ.25 లక్షల మధ్యంతర పరిహారం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.

## ఫ్రీ బస్సు ఎఫెక్ట్! కర్ణాటక కాంగ్రెస్ సర్కారు సంచలన నిర్ణయం



శాసనసభ / హైదరాబాద్: కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయం కలకలం రేపుతోంది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తున్న క్రమంలో తాజాగా బస్సు టికెట్ ఛార్జీలను ఏకంగా 15 శాతం పెంచుతూ సిద్ధరామయ్య ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.ఇంధన ధరలు, సిబ్బందిపై వ్యయం వంటి నిర్వహణ ఖర్చులు భారీగా పెరగడం వల్ల ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు కర్ణాటక పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి హెచ్‌కే పాటిల్ చెప్పారు. కర్ణాటక రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నార్త్ వెస్ట్ కర్ణాటక రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ కళ్యాణ కర్ణాటక రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ బెంగళూరు మెట్రోపాలిటన్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ రవాణా కార్పొరేషన్లలో బస్సు చార్జీలను 15 శాతం పెంచారు.ఈ నాలుగు ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్లలో పదేళ్ల క్రితం డీజిల్ వినియోగం రూ. 9.16 కోట్లు ఉండేదని.. ఇప్పుడు అది రూ. 13.21 కోట్లకు పెరిగిందన్నారు మంత్రి పాటిల్. ఇక సిబ్బందిపై రోజువారీ ఖర్చు రూ. 12.95 కోట్ల నుంచి 18.36 కోట్లకు పెరిగిందన్నారు. ఈ నేపథ్యంలోనే ఛార్జీల పెంపు నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందంటూ తమ నిర్ణయాన్ని మంత్రి పాటిల్ సమర్థించుకునే ప్రయత్నం చేశారు.కాగా, కర్ణాటకలో అమలవుతున్న ఫ్రీ బస్సు పథకం 'శక్తి' నాన్ లగ్జరీ బస్సుల్లో కొనసాగుతుందని మంత్రి తెలిపారు. రూ. 2వేల కోట్ల మేర ప్రావిడెంట్ ఫండ్ బకాయిలను క్లియర్ చేశామని చెప్పారు. అయితే, 13 శాతం, 15 శాతం ఛార్జీల పెంపు గురించి చర్చించామని, కానీ.. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్రలో ఉన్న టికెట్ రేట్లను పరిశీలించి 15 శాతం శాతం బస్సు ఛార్జీలు పెంచాలని నిర్ణయించినట్లు మంత్రి పాటిల్ వివరించారు.కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వం బస్సు ఛార్జీలు పెంచుతూ తీసుకున్న నిర్ణయంపై ప్రతిపక్ష బీజేపీ మండిపడుతోంది. మహిళలకు ఉచితమని చెప్పి.. ఇప్పుడు ఇలా బస్సు ఛార్జీలు పెంచడంతో సామాన్య ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. ఇక, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయడం వల్ల పేదలకు, సామాన్యులకు ఏం ప్రయోజనం ఉంటుందని నిలదీస్తున్నారు. వెంటనే కర్ణాటక ప్రభుత్వం బస్సు ఛార్జీలను పెంచాలన్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## చైనాలో కొత్త వైరస్ కలకలం!



శాసనసభ / హైదరాబాద్ : కరోనా మహమ్మారికి మూల కేంద్రమైన చైనాలో మరో వైరస్ కలకలం రేపుతోంది. హ్యూమన్ మెటానిమోవైరస్ వేగంగా వ్యాప్తి చెందుతున్నట్లు అక్కడి సామాజిక మాధ్యమాల్లో ప్రచారం జరుగుతోంది.ఈ వైరస్ బారినపడి అక్కడి ప్రజలు పెద్ద సంఖ్యలో ఆస్పత్రుల్లో చేరుతున్నట్లు సమాచారం. హెచ్‌ఎంపీవీతో పాటు ఇన్‌ఫ్లూయెంజా ఏ, మైకోప్లాస్మా, నిమోనియా, కొవిడ్-19 వైరస్‌లు కూడా వ్యాప్తి చెందుతున్నట్లు పలువురు పోస్టులు పెడుతున్నారు. దేశవ్యాప్తంగా ఎమర్జెన్సీ ప్రకటించినట్లు పలువురు యూజర్లు పేర్కొంటున్నప్పటికీ.. దీనిపై ఇంకా స్పష్టత లేదు. ఈ వైరస్ సోకినవారిలో కొవిడ్ తరహాల లక్షణాలే కనిపిస్తున్నట్లు తెలుస్తోంది. వైరస్ వ్యాప్తిని అక్కడి ఆరోగ్యశాఖ అధికారులు నిశితంగా పరిశీలిస్తున్నట్లు సమాచారం. మరోవైపు ఓ అంతర్జాతీయ వార్తా సంస్థ శుక్రవారం విడుదల చేసిన నివేదిక ఈ ఊహాగానాలకు మరింత బలం చేకూరుస్తోంది. గుర్తు తెలియని ఓ నిమోనియా తరహా వైరస్ మూలాలను కనుగొనేందుకు చైనా వ్యాధి నియంత్రణ అథారిటీ ఓ పర్యవేక్షక వ్యవస్థను ప్రారంభించిందన్నది ఆ నివేదిక సారాంశం.దాదాపు ఐదేళ్ల క్రితం కొవిడ్-19 వ్యాప్తి తొలినాళ్లలో సరైన నిరోధక చర్యలు చేపట్టకపోవడంతో భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చింది. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని చైనా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు సమాచారం. ఈ క్రమంలోనే వైరస్ కారకాలను గుర్తించేందుకు, ఎప్పటికప్పుడు అధికార యంత్రాంగానికి అవసరమైన సూచనలు చేసేందుకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. ఈ మేరకు అక్కడి అధికార మీడియా 'సీసీటీవీ' వెల్లడించింది. దీని ప్రకారం డిసెంబరు 16 నుంచి 22 వరకు వారం రోజుల వ్యవధిలో అంటువ్యాధులతో బాధపడుతున్న వారి సంఖ్య భారీగా పెరిగినట్లు తెలుస్తోంది.

## సిఎస్ ఆదేశించినా కదలని డిపిసి ఫైళ్లు..!



శాసనసభ / హైదరాబాద్: సిఎస్ ఆదేశించినా ఉద్యోగులకు సంబంధించిన డిపిసి ఫైళ్లు కదలడం లేదు. స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ, ఎక్సైజ్ శాఖలతో పాటు మరికొన్ని శాఖలకు సంబంధించి పదోన్నతుల సీనియార్టీని తయారు చేయాలని సిఎస్ ఆదేశించినా ఆయా శాఖల అధికారులు పట్టించుకున్న దాఖలాలు కనిపించడం లేదని ఆయా శాఖల ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే పలు శాఖల్లో డిపిసి (డిపార్ట్‌మెంట్ ప్రమోషన్ కమిటీ) కోసం ఫైలు పంపించడానికి ఆ శాఖ ఉన్నతాధికారులు విముఖత చూపించడంపై టిజిఓ నాయకులు నెలరోజులుగా ప్రభుత్వానికి ఫిర్యాదు చేస్తున్నారు. ఆయా శాఖల ఉన్నతాధికారులతో మాట్లాడి వెంటనే సీనియార్టీని తయారుచేసి ఫైళ్లను పంపించాలని సిఎస్ ఆదేశించినా ఆయా శాఖల అధికారులు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం డిపిసికి ఫైళ్లను పంపకపోవడంతో రిటైర్‌మెంట్ అయ్యే అధికారులకు తమకు రావాల్సిన పదోన్నతిని కోల్పోతారని టిజిఓ నాయకులు ఆరోపిస్తున్నారు. సిఎస్ ఆదేశించినా ఎక్సైజ్ శాఖ, స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖలు డిపిసికి సంబంధించిన ఫైళ్లను తయారు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆయా శాఖల్లో పనిచేసే కొందరు అధికారులు డిపిసి పెడితే వేరే వారికి పదోన్నతులు వస్తాయని, దీనివల్ల తాము నిర్వర్తించే బాధ్యతల నుంచి తప్పుకోవాల్సి వస్తుందన్న భావనలో భాగంగానే ఈ ఫైళ్లను ముందుకు కదలకుండా అడ్డుకుంటున్నారని ఆ శాఖ ఉద్యోగులు బాహాటంగా విమర్శిస్తున్నారు. డిసెంబర్ 30వ తేదీ వరకు కమర్షియల్ ట్యాక్స్‌లోనూ డిపిసి అయిన వారికి పదోన్నతులు రాకుండా కొందరు ఆ శాఖ ఉన్నతాధికారిపై ఒత్తిడి చేయడంతో టిజిఓ నాయకులు సిఎంఓ, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డిలకు ఫిర్యాదు చేశారు.

## సంక్రాంతి నుంచే మహిళలకు ఫ్రీ బస్సు - టీడీపీ ఎంపీ శబరి వెల్లడి..!



శాసనసభ / హైదరాబాద్: ఏపీలో కూటమి పార్టీలు ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సుప్రయాణం కూడా ఒకటి. దీన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం ఆరునెలలుగా ప్రయత్నాలు చేస్తూనే ఉంది.తాజాగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఆర్టీసీ అధికారులతో దీనిపై సమీక్ష నిర్వహించారు. ఇందులో ఈ ఏడాది ఉగాది లోపు మహిళలకు ఉచిత బస్సు పథకం అమలు చేయాలని సూత్రప్రాయంగా నిర్ణయించారు.ఈ నేపథ్యంలో అధికారులు వివిధ రాష్ట్రాల్లో ఉచిత బస్సు పథకం అమలవుతున్న తీరును అధ్యయనం చేస్తున్నారు. ఆలోపే నంద్యాల టీడీపీ ఎంపీ, పార్లమెంట్ లో టీడీపీ ఉప నేత కూడా అయిన బైరెడ్డి శబరి ఇవాళ సోషల్ మీడియాలో మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణంపై కీలక పోస్టు పెట్టారు. ఇందులో ఆమె మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీని సంక్రాంతి నుంచే అమలు చేయబోతున్నట్లు వెల్లడించారు. దీంతో అధికార పార్టీ ఎంపీ పెట్టిన పోస్టు వైరల్ అవుతోంది.ఇప్పటికే కర్నాటక, తెలంగాణ, ఢిల్లీలో అమలవుతున్న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని ఏపీలోనూ అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా ఉగాది నుంచి అనుకున్న పథకం కాస్తా ముందుకు జరిపి సంక్రాంతి కల్లా అమలుకు ప్రభుత్వం సిద్ధమైనట్లు బైరెడ్డి శబరి పోస్టుల్ని బట్టి తెలుస్తోంది. ఈ పథకం అమల్లో భాగంగా బస్సుల కొరత లేకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు కూడా బైరెడ్డి శబరి తన పోస్టులో వెల్లడించారు. అలాగే ఆటో డ్రైవర్లను దృష్టిలో ఉంచుకుని విధివిధానాలు రూపొందించే పనిలో కూటమి ప్రభుత్వం ఉన్నట్లు శబరి తన పోస్టులో తెలిపారు.

## స్థానిక సంస్థలపై..మంత్రి పొన్నం ఫోకస్

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. సంక్రాంతికి రైతుభరోసా అందిస్తామని తెలిపారు. కేబినెట్ సబ్ కమిటీలో రైతుభరోసాపై నిర్ణయం తీసుకుంటామనిపేర్కొన్నారు.స్థానిక సంస్థల ఎన్నికలు ద గ్గర పడుతున్న తరుణంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఫోకస్ పెట్టారు. గత రెండు రోజులుగా పలు మండలాలలో ముఖ్య నేతలు, కార్యకర్తలతో సమావేశాలు నిర్వహిస్తూ దిశా నిర్ధేశనం చేస్తున్నారు. గ్రా మాల్లో ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకరావాలని సూచిస్తున్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. అదే విధంగా ప్రజల వద్దకు వెళ్లి గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏమి చేసిందని ప్రశ్నించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇ చ్చిన హామీలను అమలు చేస్తుందని గుర్తు చేశారు. ఇప్పటికే 200 యూనిట్ల ఉచి త విద్యుత్, 500లకే గ్యాస్ సిలిండర్ ప్రభుత్వం అమలు చేయడంతో 90శాతం ప్రజలకు లబ్ధి చేకూరుతుందన్నారు. త్వరలోనే కొత్త రేషన్‌కార్డులతో పాటు ఇందిరమ్మ ఇళ్లను అందిస్తామని పేర్కొంటున్నారు. ఏడాది కాలంలోనే హుస్నాబాద్ నియోజకవర్గం గౌరవం పెరిగిందన్నారు. ఇప్పటికే 55వేల ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. సన్న వడ్లకు 500బోనస్ ఇచ్చామని గుర్తు చేశారు.అదే విధంగా రైతులకు ప్రభుత్వం 2లక్షల రుణమాఫీ చేసిందని, గురుకుల పాఠశాలలకు డైట్ చార్జీలు పెంచామని గుర్తు చేశారు. ఎన్నికల్లో పోటీ చేసే వారు గ్రామాల్లో కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో విద్య, వైద్యం, సాగునీరు అందించడమే ప్రధాన లక్ష్మన్నారు. సంక్రాంతికి రైతుభరోసా అందిస్తామని తెలిపారు. కేబినెట్ సబ్ కమిటీలో రైతుభరోసాపై నిర్ణయం తీసుకుంటామని అన్నారు. ఇప్పటికే 30వేల కోట్ల వ్యవసాయం రైతు సంక్షేమం కోసం కేటాయించామన్నారు. పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరు పని చేయాలని కార్యకర్తలకు, ముఖ్య నేతలకు, ప్రజా ప్రతినిధులకు సూచించారు. గెలుపే లక్షంగా ప్రతి కార్యకర్త సైనికుడిల్లా పని చేయాలని సూచించారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరిస్తూ ముందుకు సాగుతుందని అన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ప్రజా పాలన ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను గ్రామ గ్రామాన ప్రజల్లోకి తీసుకెళ్లి సూచిస్తూ పార్టీ శ్రేణులతో సమావేశాలను నిర్వహిస్తున్నారన్నారు.

## జనవరి 5 నుంచి రైతు భరోసా దరఖాస్తులు స్వీకరణ?

అలాగే, రైతుల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని సబ్ కమిటీ నిర్ణయించింది. డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క చైర్మన్‌గా, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు సభ్యులుగా ఉప సంఘం ఏర్పాటైంది. ఈ కేబినెట్ సబ్ కమిటీ పలుమార్లు భేటీ అయింది.కాగా, అధికారుల సర్వే, శాటిలైట్ మ్యాపింగ్ ద్వారా సాగు భూములను గుర్తించనున్నారు. జనవరి 5 నుంచి 7 వరకు రైతు భరోసా దరఖాస్తులు స్వీకరించే అవకాశముంది. సంక్రాంతి పండుగ తర్వాత ప్రభుత్వం రైతు భరోసాను ఇవ్వనుంది. ఎల్లుండి జరిగే కేబినెట్ సమావేశంలో రైతు భరోసాకు సంబంధించి తుది నిర్ణయం తీసుకోనున్నారు.

## కవిత జైలుకు వెళ్లి వచ్చారు... ఇక కేటీఆర్ జైలుకు వెళ్లడం ఖాయం: కడియం శ్రీహరి

ఆయన కుటుంబంలోని వారి ఆస్తి ఎంత? ఇప్పుడు ఎంత? అని ప్రశ్నించారు. పదేళ్ల కాలంలో ఇన్ని వేల కోట్లు ఎలా సంపాదించారో చెప్పాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి కేసీఆర్, హరీశ్ రావు ఎన్నో తప్పులు చేశారన్నారు.ఎన్నో పథకాల్లో అక్రమాలు చేశారన్నారు. దళితబంధు, రైతుబంధులో ఎంతో అవినీతి జరిగిందన్నారు. దళితబంధులో కమిషన్ తీసుకొని ఇప్పుడు నీతులు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. తాను తప్పు చేసినట్లు నిరూపిస్తే దేనికైనా సిద్ధమని కడియం శ్రీహరి సవాల్ చేశారు. ఎలాంటి ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు.

## ఆ రైతులకు ఏమైనా అయితే.. బాధ్యత భాజపాదే: కేజ్రీవాల్

గతంలో కేంద్రం తీసుకువచ్చిన సాగు చట్టాలను రైతులు వ్యతిరేకించడంతో వాటిని రద్దుచేసిన సంగతి తెలిసిందే. అప్పుడు ఏడాది పాటు దేశ రాజధాని సరిహద్దుల్లో రైతులు నిరసన తెలిపారు. ప్రస్తుతం పంటల కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడం వంటి డిమాండ్లతో నవంబరు 26 నుంచి రైతు నేత జగ్జీత్‌సింగ్ దల్లేవాల్ పంజాబ్-హరియాణా సరిహద్దులోని ఖనౌరీ శిబిరం వద్ద నిరవధిక నిరశన దీక్ష చేపట్టారు.మోదీని కలిసిన దిల్జిత్ దొసాంజ్.. రైతన్నల ఆగ్రహం ప్రస్తుతం ఆయన ఆరోగ్యం క్షీణిస్తోంది. వైద్యసహాయం అందించాలని సుప్రీం అక్కడి ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. అయితే దల్లేవాల్‌కు వైద్యం అందించడానికి వెళ్తే రైతు సంఘాలు అడ్డుకుంటున్నాయని పంజాబ్ ప్రభుత్వం నిస్సహాయతను వ్యక్తంచేసింది. ఈ అంశంపై ప్రస్తుతం విచారణ జరుగుతోంది. నిరసన చేస్తోన్న రైతులతో చర్చలు ఎప్పుడు జరుపుతారంటూ కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను మీడియా ప్రశ్నించగా.. సుప్రీంకోర్టు సూచనల మేరకు తమ ప్రభుత్వం వ్యవహరిస్తుందని వెల్లడించారు.

## స్త్రీ విద్యకు సావిత్రీభాయి పూలే కృషి: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

సామాజిక రాజకీయ సాంస్కృతిక ఆర్థిక రంగాల్లో దళిత బహుజన వర్గాలను మరింత భాగస్వామ్యం చేసే దిశగా, సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో పదేండ్ల అనతికాలంలో కుదురుకున్నదని అన్నారు.మహాత్మా పూలే దంపతుల ఆశయాలకు అనుగుణంగా చేపట్టిన నాటి బీఆర్ఎస్ కార్యాచరణ నేడు ఫలితాలను అందిస్తుందన్నారు. దళిత బహుజన వర్గాలకు పట్టుకొమ్మలైన పల్లె తెలంగాణ నేడు ప్రగతి పథంలో పయనిస్తూ భవిష్యత్ తరాలకు బంగారు బాటలు వేసిందన్నారు. గురుకుల విద్య తో సహా, బడుగు వర్గాల బిడ్డలను భావితరాలకు ప్రతినిధులుగా తీర్చిదిద్దాలనే దార్శనికతతో,విద్యారంగంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం వేసిన పునాదిలో సావిత్రీ బాయి పూలే దంపతుల ఆశయాలు ఇమిడి ఉన్నాయన్నారు. తెలంగాణ ఆడబిడ్డలకు ప్రపంచ స్థాయి నాణ్యమైన విద్యను అందుబాటులోకి తేవడానికి ప్రత్యేక గురుకులాలను ఇంటర్మీడియట్ డిగ్రీ కళాశాలను స్థాపించమని గుర్తుచేశారు.మహిళా సాధికారత కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలు చేశామన్నారు. అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ సబ్బండ వర్గాలలో నిత్య చైతన్యాన్ని నింపడం ద్వారా మాత్రమే సావిత్రీబాయి పూలే వంటి మహనీయులకు మనమందించే ఘన నివాళి అని పేర్కొన్నారు.

## ఏడాదిగా రేవంత్ నిర్ణయాలన్నీ తిరోగమన చర్యలే

**శాసనసభ / హైదరాబాద్ :** మెట్రో ప్రాజెక్టును శామీర్ పేట, మేడ్చల్ వరకు విస్తరిస్తామని నిన్న సీఎం రేవంత్ రెడ్డి ఓ ప్రకటన చేశారని, అసెంబ్లీ ఎన్నికలకు ముందు కేసీఆర్ ప్రభుత్వం మెట్రో మూడో దశ విస్తరణకు సంబంధించి నిర్ణయం తీసుకుందన్నారు కేపీ వివేకానంద.ఇవాళ ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. మెట్రో మూడో దశ విస్తరణకు కన్సల్టెంట్ ను కూడా కేసీఆర్ ప్రభుత్వం నియమించిందని, రేవంత్ రెడ్డి అధికారం లోకి వచ్చి రాగానే కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేయాలని మెట్రో విస్తరణ ప్రాజెక్టు ను రద్దు చేశారన్నారు. ఏడాది గా రేవంత్ నిర్ణయాలన్నీ తిరోగమన చర్యలే అని ఆయన మండిపడ్డారు. ఏడాదిగా మెట్రో పై కాలయాపన చేసి నిన్న కేసీఆర్ ప్రభుత్వం లో తీసుకున్న నిర్ణయాన్నే ప్రకటించారని, హైదరాబాద్ ను వరల్డ్ క్లాస్ సిటీ గా మార్చేందుకు కే టీ ఆర్ రోడ్ మ్యాప్ ను తయారు చేశారన్నారు కేపీ వివేకానంద. ఏడాదిగా కేసీఆర్ హయాం లో తీసుకున్న నిర్ణయాలు అమలు చేసి ఉంటె తెలంగాణ పురోగమన దిశలో ఉండేదని, కేవలం తన అహం తో రేవంత్ కేసీఆర్ చేపట్టిన ప్రాజెక్టు లను ఆపారన్నారు. నిన్న కాంగ్రెస్ నేతలతో తాను మారిన మనిషినని రేవంత్ చెప్పినట్టు వార్తలు వచ్చాయని, అంటే ఏడాది కాలం లో తన చర్యలు తప్పు అని రేవంత్ ఒప్పుకుంటున్నారన్నారు కేపీ వివేకానంద. అంతేకాకుండా..'మెట్రో తాజా ప్రతిపాదనలు బీ ఆర్ ఎస్ సాధించిన విజయం.హైదరాబాద్ ఉత్తరం లో



మెట్రో ప్రాజెక్టును విస్తరించాలని ప్రజలు చేసిన ఉద్యమానికి సీఎం మెడలు వంచక తప్పలేదు. రాయదుర్గ్ నుంచి శంషాబాద్ వరకు మెట్రో విస్తరణకు కూడా రేవంత్ పూనుకోవాలి. పది లక్షల మంది ఐటీ ఉద్యోగులున్న ప్రాంతం లో మెట్రో విస్తరణ గురించి ఎందుకు ఆలోచించరు. జేబీఎస్ నుంచి శామీర్ పేట వరకు ఎలివేటెడ్ కారిడార్ కు సీఎం రేవంత్ శంఖు స్థాపన చేసినా ఇప్పటివరకు తట్టెడు మట్టి తీయలేదు. శామీర్ పేట ,మేడ్చల్ వరకు మెట్రో విస్తరణ పనులు ఎప్పటి వరకు పూర్తి చేస్తారో చెప్పాలి. కేంద్రం నుంచి సాయం వస్తేనే పనులు చేపడతామని అనడం సరికాదు' అని ఆయన వ్యాఖ్యానించారు.

## రైతు భరోసాకు దరఖాస్తులు ఇవ్వాలా?: ప్రభుత్వంపై కవిత ఆగ్రహం

రైతు భరోసా పథకానికి షరతులు, నిబంధనలు విధిస్తూ అన్నదాతకు సున్నం పెట్టే ప్రయత్నం చేస్తున్నారని రేవంత్ ప్రభుత్వంపై మండిపడ్డారు.రైతు భరోసా కోసం రైతులకు షరతులు విధించడమేమిటని ప్రశ్నించారు. దేశానికి అన్నం పెట్టే రైతన్న ప్రభుత్వాన్ని అడుక్కోవాలా? అని ప్రశ్నించారు. ఎలాంటి నిబంధనలు లేకుండా బేషరతుగా రైతులందరికీ రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ప్రజాపాలన దరఖాస్తుల పేరిట ప్రభుత్వం దరఖాస్తులను స్వీకరించిందని గుర్తు చేశారు. ఇంకా ఎన్ని దరఖాస్తులు తీసుకుంటారని నిలదీసింది.రైతులను వ్యవసాయం చేసుకోనిస్తారా? లేక ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిప్పుతారా? అని మండిపడ్డారు. కేసీఆర్ రైతాంగాన్ని కడుపులో పెట్టుకొని కాపాడుకున్నారని, కానీ ఈ కాంగ్రెస్ నాయకులు రైతాంగాన్ని కుదేలు చేస్తున్నారన్నారు. షరతులు, నిబంధనలు పెట్టి పెట్టుబడి సాయంగా ఇచ్చే రైతు భరోసాను ఎగవేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని గాలికి వదిలేసిందన్నారు.కౌలు రైతులు, రైతులకు రైతు భరోసా ఇవ్వకుండా కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్నారని బీజేపీ శాసన సభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. రైతు భరోసా రూ.15 వేలు, రైతు కూలీలకు రూ.12 వేలు ఇస్తామని చెప్పారని, కానీ ఇప్పటి వరకు ఇచ్చింది లేదన్నారు. రైతు కూలీలకు ఆర్థిక భరోసా దక్కకుండా ఎవరు అడ్డుకుంటున్నారని నిలదీశారు. బడ్జెట్‌లో కేటాయింపులు చేసి కూడా ఇవ్వలేదన్నారు. రైతు భరోసాపై సబ్ కమిటీ వేసి ఐదు నెలలు గడిచినా ఇప్పటి వరకు విధివిధానాలు ఖరారు చేయలేదని విమర్శించారు.

## చైనాలో మరో కొత్త వైరస్ కలకలం

చైనాలో మరో కొత్త వైరస్ కలకలం రేపుతోంది. చైనా.. ఇప్పుడు మరో మహమ్మారిని సృష్టించినట్లు తెలుస్తోంది.చైనాలో కొత్తగా హ్యూమన్ మెటానిమో వైరస్ అనే వైరస్ వేగంగా వ్యాప్తి చెందుతోంది. ఈ వైరస్‌కు సంబంధించిన వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.చైనాలో హెచ్ఎంపీవీ వైరస్ బారినపడి పెద్ద సంఖ్యలో ఆస్పత్రుల్లో చేరుతున్నట్లు సమాచారం. హెచ్ఎంపీవీ వైరస్ తోపాటు ఇన్‌ఫ్లూయెంజా ఏ, మైక్రోప్లాస్మా, నిమోనియా, కోవిడ్-19 వైరస్‌లు తీవ్రంగా వ్యాప్తి చెందుతున్నట్లు సోషల్ మీడియా వేదికగా పలువురు పోస్టులు పెడుతున్నారు.అంతేగాక, చైనా దేశంలోని పలు ప్రాంతాల్లో ఈ కొత్త వైరస్ కారణంగా హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే, చైనా దీనిపై అధికారికంగా ఎలాంటి ప్రకటనా చేయడం లేదు. కాగా, కొత్త వైరస్ సోకినవారిలో కూడా కోవిడ్ తరహా లక్షణాలే కనిపిస్తున్నట్లు తెలుస్తోంది. వైరస్ వ్యాప్తిని అక్కడి వైద్య నిపుణులు నిశితంగా పరిశీలిస్తున్నారు.ఇది ఇలావుండగా, ఓ అంతర్జాతీయ వార్తా సంస్థ గురువారం విడుదల చేసిన నివేదిక ఈ ఊహాగానాలకు మరింత బలం చేకూరుస్తోంది. గుర్తు తెలియని ఓ నిమోనియా తరహా వైరస్ మూలాలను కనుగొనేందుకు చైనా వ్యాధి నియంత్రణ అథారిటీ ఓ పర్యవేక్షణ వ్యవస్థను ప్రారంభించిందని ఆ నివేదిక సారాంశం కావడం గమనార్హం.కాగా, దాదాపు ఐదేళ్ల క్రితం ప్రపంచ వ్యాప్తంగా కరోనా వైరస్ మహమ్మారి ఎంత విధ్వంసాన్ని సృష్టించిందో అందరికీ తెలిసిన విషయమే. ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది ప్రాణాలు కోల్పోగా... వంద కోట్లకుపైగా ప్రజలు కరోనా బారినపడి ఇప్పటికీ కొందరు దాని బాధితులుగానే ఉన్నారు ఈ నేపథ్యంలో చైనా ఈ కొత్త వైరస్ వ్యాప్తి అరికట్టేందుకు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం. వైరస్ కారకాలను గుర్తించేందుకు, నిరంతరం అధికార యంత్రాంగానికి అవసరమైన సూచనలు చేసేందుకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు చైనా అధికారిక మీడియా సీసీటీవీ వెల్లడించింది.

## కవితపై టీపీసీసీ అధ్యక్షుడు ఫైర్..ఉనికి కోసమే పోరాటం అంటూ ఆగ్రహం

అయితే కవిత చేస్తోన్న ధర్నాపై కాంగ్రెస్ పార్టీ ఆగ్రహం వ్యక్తం చేసింది. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత చేస్తోన్న ధర్నాపై విమర్శలు గుప్పించారు. 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ బీసీలను వంచించడమే కాకుండా,వారికి న్యాయంగా అందాల్సిన నిధులను ఏ ఒక్క సంవత్సరంలో కూడా ఖర్చు చేయకుండా వారిని నిట్టనిలువునా ముంచిందని మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు.ఇప్పుడు అధికారం పోయిన తర్వాత బీసీలపై కపట ప్రేమ చూపుతూ కల్వకుంట్ల కుటుంబం వారిపై మొసలికన్నీరు కారుస్తోందని ఆయన అభిప్రాయపడ్డారు. బీసీలకు మేలు జరగాలంటే కాంగ్రెస్ పార్టీ మాత్రమే చేయగలదు. అధికారం పోయిన తర్వాత బీఆర్ఎస్‌కు బీసీలు గుర్తుకొచ్చారని మహేశ్ కుమార్ గౌడ్ ఎద్దేవా చేశారు.లిక్కర్ స్కాంలో మరకంటించుకున్న ఎమ్మెల్సీ కవిత దాన్ని పోగొట్టుకోవడంతో పాటు బీఆర్ఎస్ పార్టీలో ఆమెకు ప్రాధాన్యత తగ్గడంతో ఎటూ పాలుపోని ఆమె రాజకీయంగా తన ఉనికిని కాపాడుకోవడం కోసం ఇప్పుడు బీసీల పేరిట కపట నాటకం మొదలుపెట్టారని మహేశ్ కుమార్ గౌడ్ విమర్శలు గుప్పించారు.అందులో భాగంగానే ఇందిరాపార్క్ వద్ద చేపట్టనున్న ధర్నా కార్యక్రమం. విజ్ఞులైన బీసీలు ఈ కుట్రలను గమనించి బీఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు.కాంగ్రెస్ బీసీలకు పెద్దపీట వేస్తుందనడానికి నిదర్శనం నన్ను తెలంగాణ అధ్యక్షులుగా నియమించడమే అని ఆయన చెప్పుకొచ్చారు. అంతేకాక రాష్ట్ర క్యాబినెట్లో బీసీలకు అధిక ప్రాధాన్యతిచ్చిన ఘనత కూడా కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా బీసీ నేతను ఏర్పాటు చేయడం సాధ్యపడుతుందా..? అంటూ కవితను ప్రశ్నించారాయన. గత మీ ప్రభుత్వ హయాంలో మంత్రులుగా బీసీలకు ఎంత ప్రాధాన్యతిచ్చారో బహిరంగ రహస్యమే అని . టీపీసీసీ అధ్యక్షుడు పేర్కొన్నారు. మీ పాలనలో బీసీలను అడుగడుగున అణగదొక్కిన మీరు ఇప్పుడు బీసీ జపం చేయడం దెయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉందని మహేశ్ కుమార్ గౌడ్ అభిప్రాయపడ్డారు.

## మోదీని కలిసిన దిల్జిత్ దొసాంజ్.. రైతన్నల ఆగ్రహం

గతంలో ఆయన చేసిన ప్రకటనకే కట్టుబడి ఉండేవారు. దానికి బదులుగా ప్రధాని మోదీని కలవడం అనుమానాలకు తావిస్తోంది. మా డిమాండ్లు నెరవేరేవరకు ఈ పోరాటం కొనసాగుతుంది" అని స్పష్టం చేశారు. పంటల కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడం వంటి డిమాండ్లతో నవంబరు 26 నుంచి మరో రైతు నాయకుడు జగ్జీత్‌సింగ్ దల్లేవాల్ నిరవధిక నిరశన దీక్ష చేపట్టారు. ఖనౌరీ వద్ద వేలాదిమంది రైతులు ఆయనకు మద్దతు తెలుపుతున్నారు. 38 రోజులుగా ఈ దీక్ష కొనసాగు తోంది.కాగా..దల్లేవాల్ ఆరోగ్యం రోజురోజుకీ క్షీణిస్తుండటంతో వైద్యసహాయం అందించాలని పంజాబ్ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు ఇటీవల ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. అయితే దల్లేవాల్‌కు వైద్యం అందించడానికి వెళ్తే రైతు సంఘాలు అడ్డుకుంటున్నాయని, కనీసం ఐవీ ఫ్లూయిడ్స్‌నైనా ఇచ్చేందుకు వీలుచిక్కడం లేదని పంజాబ్ ప్రభుత్వం నిస్సహాయత వ్యక్తం విషయం తెలిసిందే. ఈ అంశంపై కోర్టులో విచారణ జరుగుతోంది.ఈ సమయంలో మోదీ-దిల్జిత్ భేటీకి సంబంధించిన దృశ్యాలు వైరల్ అయ్యాయి. ఈ సందర్భంగా గాయకుడిపై ప్రధాని ప్రశంసలు కురిపించారు. అతడు ప్రజల హృదయాలు గెలిచాడని, దిల్జిత్ అనే పేరును సార్థకం చేసుకున్నాడని ప్రశంసించారు. మరోపక్క.. ప్రధాని నుంచి తాను ఎంతగానో స్ఫూర్తి పొందానని గాయకుడు కొనియాడాడు. "2025 గొప్పగా ప్రారంభమైంది. ప్రధానితో భేటీని ఎప్పటికీ మర్చిపోలేను" అని సామాజిక మాధ్యమాల్లో రాసుకొచ్చాడు.

## రైల్వే ప్రయాణీకులకు మోదీ న్యూ ఇయర్ గిఫ్ట్..!!




**శాసనసభ/ ఢిల్లీ :** జంట నగరాల రైల్వే ప్రయాణీకులకు మరో రైల్వే స్టేషన్ అందుబాటులోకి రానుంది. అంతర్జా తీయ విమానాశ్రయం తరహాలో నిర్మించిన చర్లపల్లి రైల్వే టెర్మినల్ ను ప్రధాని మోదీ వర్చ్యువల్ గా ఈ నెల 6న ప్రారంభించనున్నారు.అత్యంత ప్రతిష్ఠాత్మకంగా రూ.430 కోట్ల వ్యయంతో ఈ టర్మినల్ నిర్మాణం పూర్తి చేసారు. డిసెంబర్ 28నే ఈ టర్మినల్ ప్రారంభించాల్సి ఉన్నా.. మాజీ ప్రధాని మన్మోహన్ మృతి చెందడంతో కార్యక్రమం వాయిదా పడింది.అధునాతన హంగులతో నిర్మించిన చర్లపల్లి రైల్వే టర్మినల్ ప్రారంభానికి సిద్దమంది. అత్యంత ప్రతిష్ఠాత్మకంగా రూ.430 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ టెర్మినల్ ను ఈ నెల 6న ప్రధాని మోదీ వర్చ్యువల్ గా ప్రారంభించనున్నారు. అదే రోజు నుంచి ప్రయాణీకులకు అందుబాటులో కి రానుంది. సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడపై భారం తగ్గించేలా చర్లపల్లి నుంచి 25 ప్రధాన రైళ్లు ఇక్కడి నుంచే రాకపోకలు సాగించేలా నిర్ణయించారు. అంతర్జాతీయ విమానాశ్రయ హంగులతో చర్లపల్లి రైల్వే టర్మినల్ ప్రయాణీకులకు అందుబాటులో కి వస్తోంది. హైదరాబాద్ - సికింద్రాబాద్ రైల్వే లో చర్లపల్లి రైల్వే స్టేషన్ అద్భుతమైన టర్మినల్ గా ఆవిష్కారం జరగనుంది.ఈ టర్మినల్ లో ప్రయాణీకుల కోసం ఆధునిక సౌకర్యాలను అందుబాటు లోకి తీసుకొచ్చారు. ఆరు ఎస్కలేటర్లు, ఏడు లిఫ్ట్‌లు, ఆరు బుకింగ్ కౌంటర్లు, పురుష- మహిళా ప్రయాణీకుల కోసం వేర్వేరు వెయిటింగ్ హాళ్లు రూపొందించారు. అదే విధంగా హైక్లాస్ వెయిటింగ్ ఏరియా ఏర్పాటు చేసారు. విమానాశ్రయాల తరహాలో ఎగ్జిక్యూటివ్ లాంజ్ లు సిద్దం చేసారు. తొలి అంతస్తులో కెఫెటేరియా .. రెస్టారెంట్ వంటి సౌకర్యాలను కల్పించారు. ప్రయాణీకులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా అధునిక సాంకేతికత వినియోగించి కొత్త డిజైన్లలో ప్రకాశవంతమైన లైటింగ్‌తో ఎలివేషన్ తీర్చిదిద్దారు.చర్లపల్లి రైల్వే స్టేషన్ అందుబాటులోకి వస్తే సికింద్రాబాద్, నాంపల్లి, కాచికూడ రైల్వే స్టేషన్‌లపై ప్రయాణికుల ఒత్తిడి తగ్గనుంది. ప్రస్తుతం నడుస్తున్న రైళ్లకు అదనంగా మరో 25 జతల ట్రైన్స్ చర్లపల్లి నుంచి రాకపోకలు సాగించేలా షెడ్యూల్ ఖరారు చేసారు. చర్లపల్లికి ప్రయాణీకుల రాకపోకల కోసం కుషాయిగూడ, చంగిచర్ల డిపో ల నుంచి నిరంతరం బస్సులు నడిపేలా కసరత్తు జరుగుతోంది. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు అశ్వినీ వైష్ణవ్, కిషన్ రెడ్డి నేరుగా పాల్గొంటారు. ప్రధాని మోదీ మాత్రం వర్చువల్‌గా హాజరై రైల్వే టెర్మినల్‌ను ప్రారంభిస్తారని రైల్వే అధికారులు వెల్లడించారు.

## మాజీ సీఎం కు తెలంగాణ బాధ్యతలు- రాహుల్ నిర్ణయం..!!



**శాసనసభ/ ఢిల్లీ :** తెలంగాణ కాంగ్రెస్ లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటు న్నాయి. రాష్ట్రంలో పార్టీని మరింత గా బలోపేతం చేయటం కోసం రాహుల్ గాంధీ ప్రత్యేకంగా ఫోకస్ చేసారు.పాలనా పరంగా రేవంత్ పైన పూర్తి నమ్మకంతో ఉన్న హైకమాండ్.. ఇప్పుడు పార్టీ వ్యవహారాల కోసం కొత్త ఇంఛార్జ్ ను నియమించాలని నిర్ణయించింది. ప్రస్తుతం ఉన్న దీపాదాస్ మున్షీ స్థానంలో మాజీ సీఎం కు తెలంగాణ కాంగ్రెస్ బాధ్యతలు అప్పగించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది.**కొత్త ఇంఛార్జ్ గా :** కాంగ్రెస్ అధినాయకత్వం పలు రాష్ట్రాల పార్టీ ఇంఛార్జ్ ల మార్పు పైన కసరత్తు చేస్తోంది. అందు లో భాగంగా తెలంగాణ బాధ్యతల పైన కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. తెలంగాణలో పార్టీ విజయం సాధించిన తరువాత దీపాదాస్ మున్షీని పార్టీ ఇంఛార్జ్ గా నియమించారు. కాగా, ఇప్పుడు ఇతర రాష్ట్రాల్లో అవసరాలు.. మారుతున్న రాజకీయ సమీకరణాలకు అనుగుణంగా కొత్త ఇంఛార్జ్ ల నియామకం పైన నిర్ణయాలు జరుగుతున్నాయి. ఇక, ప్రస్తుత తెలంగాణ పార్టీ వ్యవహారాల ఇన్ ఛార్జ్ దీపాదాస్ మున్షీ స్థానంలో ఛత్తీస్ ఘడ్ మాజీ సీఎం భూపేష్ బగెల్ ను నియమించాలని డిసైడ్ అయ్యారు.**రాహుల్ కసరత్తు :** దీపాదాస్ మున్షీ సేవలు త్వరలో ఎన్నికలు జరిగే రాష్ట్రాల్లో వినియోగించాలని పార్టీ నాయకత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే ప్రస్తుత మార్పులు చేస్తున్నట్లు చెబుతున్నారు. త్వరలో ఎన్నికలు జరిగే ఢిల్లీ, బీహార్ పైన కాంగ్రెస్ హైకమాండ్ ఫోకస్ చేసింది. అక్కడ ప్రత్యేకం గా ఎంపికగా చేసిన పార్టీ నేతలను మొహరిస్తోంది. సంక్రాంతి లోగానే ఢిల్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదల అయ్యే అవకాశం ఉంది. అక్కడ ఆప్ తో పొత్తు లేకుండా ఒంటరిగా పోటీ చేయాలని కాంగ్రెస్ డిసైడ్ అయింది. ఈ క్రమంలో ఢిల్లీతో పాటుగా బీహార్ ఎన్నికలు కాంగ్రెస్ నాయకత్వానికి ప్రతిష్ఠాత్మకంగా మారుతున్నాయి.**కాంగ్రెస్ నిర్ణయాలు :** తెలంగాణ లో పూర్తిగా సీఎం రేవంత్ - మహేష్ గౌడ్ ప్రభుత్వం .. పార్టీ వ్యవహారాలను ముందుండి నడిపిస్తున్నారు. ఇక, త్వరలో తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. ఈ టైం లో రాష్ట్రంలో పార్టీని మరింతగా బలోపేతం చేయటంతో పాటుగా పీసీసీ - జిల్లా కమిటీలు పూర్తి చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు ఇప్పటికే కసరత్తు కొనసాగుతోంది. బడ్జెట్ సమావేశాల తరువాత ఈ ఎన్నికలు జరిగే అవకాశం కనిపిస్తోంది. ఈ సమయంలో మాజీ సీఎం కు తెలంగాణ పార్టీ ఇంఛార్జ్ బాధ్యతలు అప్పించాలని కాంగ్రెస్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. త్వరలోనే ఈ మేరకు అధికారికంగా ప్రకటన చేసే ఛాన్స్ కనిపిస్తోంది.

TELANGANA SHASANA SABHA TELTEL/2016/68867

తెలంగాణ శాసనసభ

తెలుగు దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

శుక్రవారం 03 జనవరి - 2025 || 5పేజీ

# శాసనసభ నూతన సంవత్సర క్యాలండర్ ఆవిష్కరణ.

**శాసన సభ, ప్రతినిధి (ఇర్గి సుధాకర్ ) :** ప్రజలకు - ప్రభుత్వానికి మధ్య వారధిగా శాసనసభ దినపత్రిక పనిచేయాలని నల్గొండ జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవార్, డీఎస్పీ శివరాంరెడ్డి, అడిషనల్ కలెక్టర్ జె.శ్రీనివాసులు సూచించారు. గురువారం తెలంగాణ శాసనసభ దినపత్రిక 2025 సంవత్సర క్యాలండర్‌ను వారు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నిజాలను నిర్భయంగా వెలికితీయడం లో శాసనసభ దినపత్రిక ముందుండాలని సూచించారు. ప్రజలకు నాణ్యమైన, విజ్ఞానపరమైన వార్తలను అందించాలన్నారు. సమాజాన్ని చైతన్య పరిచడంలో వార్త పత్రికల పాత్ర ఎంతో విశేషమైన దన్నారు.జర్నలిస్టులు స్వేచ్ఛగా పనిచేయాలని, అప్పుడే నిజాలను నిర్భయంగా వెలికితీయొచ్చని అన్నారు.







# దొంతం బుచ్చమ్మ మృతి బాధాకరం

## - దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్.

**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి జనవరి 2 :** చింతపల్లి మండలం వింజమూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు దొంతం సంజీవ రెడ్డి తల్లి దొంతం బుచ్చమ్మ మృతి బాధాకరమని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం వింజమూర్ గ్రామంలో బుచ్చమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుచ్చమ్మ ఆత్మకు శాంతి చేకూర్చాలని,బుచ్చమ్మ కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమం లో చింతపల్లి మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఆరెకంటి జంగయ్య,బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉజ్జయిని రఘురాం రావు,కుంభం శ్రీశైలం,దండేటికార్ ప్రసాద్,దండేటికార్ మోహన్,



వాంకుడావత్ బాల్ సింగ్,రమావత్ బిచ్య నాయక్, చందర్ నాయక్,రమావత్ శంకర్ నాయక్,సిమర్ల కృష్ణ యాదవ్,నిమ్మ శంకరయ్య,ఆరెకంటి మురళి,ఆరెకంటి భార్గవ్,ఆరెకంటి కుమార్,కర్నాటి జంగయ్య,కర్నాటి గోపాల్,గజ్జ నీరంజన్,మిడిదొడ్డి యాదయ్య,మిడిదొడ్డి వెంకటయ్య,ఆరెకంటి నర్సింహ్మా,ఏర్పుల సంజీవ, ఎర్పుల సాగర్,తదితరులు పాల్గొన్నారు.

# చింతపల్లి సాయి సన్నిధిలో కామదేనువు హెూమం





**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి జనవరి 2 :** చింతపల్లి శ్రీ సాయి సన్నిధిలో గురువారం నాడు ఘనంగా కామధేనువు హెూమం ముక్కామల క్షేత్రాధిపతి శ్రీధర్ స్వామి అధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మంచికంటి. ధనుంజయ పావని దంపతులు, ఆలయ ట్రస్ట్ సభ్యులు, భక్తులు, వేద బ్రాహ్మణులు, తదితరులు పాల్గొన్నారు. వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదలతో పాటు అన్నప్రసాదం ఏర్పాటు చేశారు. నూతన సంవత్సరం , గురువారం కావడంతో భక్తులు పోటెత్తారు.

# సావిత్రి భాయ్ పూలే రాష్ట్ర మహిళా ప్రతిభా పురస్కార్ అవార్డ్ గ్రహీత జ్యోతి పండాల్



**జహీరాబాద్ శాసన సభ దినపత్రిక జనవరి 2 :** ఈ నెల 3న ప్రముఖుల చేతుల మీదుగా ప్రదానం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ ప్రాంతానికి చెందిన జ్యోతి పండాల్ కు ఈ నెల 3న శుక్రవారం హైదరాబాద్ లోని రవీంద్ర భారతి సిటీ కల్చరల్ ఆడిటోరియంలో తెలంగాణ రాష్ట్రం చేత గుర్తింపు పొందిన రాష్ట్ర బిసి ఉమెన్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించే 194వ శ్రీ మతి సావిత్రి భాయ్ పూలే జయంతి ఉత్సవాల సందర్భంగా ప్రముఖులచే అవార్డు ను అందించడం జరుగుతుందని సంస్థ నిర్వాహకులు తెలిపారు. జ్యోతి పండాల్ చేస్తున్న నిరంతర సేవలను గుర్తించి అవార్డును ఇవ్వడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. డిగ్రీ కళాశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు, వృద్ధులకు, మహిళలకు, వితంతువులకు, అన్ని వర్గాల ప్రజలకు ప్రజాప్రతినిధురాలిగా సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. జహీరాబాద్ నియోజకవర్గంలో చెరుకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటానికి మద్దతుగా పని చేశారు. జ్యోతి పండాల్ చారిటబుల్ అండ్ వెల్ఫేర్ ట్రస్ట్ ద్వారా స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. సామాజిక సేవతో పాటు పలు సంఘాలకు బాధ్యులుగా వ్యవహరిస్తున్నందుకు గాను జ్యోతి పండాల్ ను ఎంపిక చేసినట్లు తెలిపారు.

# మైనార్టిలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలి

## - మాజీ కోఆప్షన్ సభ్యుడు మహమ్మద్ రియాజ్ పాష.



**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి జనవరి 2 :** త్వరలో జరగ బోయే స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికలలో మైనారిటీలకు వారి జూబితా ప్రతితి పదికన సీట్లను కేటాయించాలని మాజి కో ఆప్షన్స్ సభ్యుడు మహ్మద్ రియాజ్ పాషా మిడియా సమావేశంలో తెలిపారు. జస్టిన్ రాజెందర్ సబార్ కమిటీ నివేదిక ప్రకారం ముస్లిం సమాజం యెక్క దయనీయమైన సామాజిక, ఆర్థిక దుస్థితిని ఎత్తిచుపిందని కాని పాలకలు ఎటువంటి చర్యలు తీసుకోక పోవడం శోచనియుమన్నారు, అల్పసంఖ్యాక వర్గానికి చెందిన వారు కావడం వలన ఎన్నోఏళ్లుగా స్తానిక సంస్థల ఎన్నికలకు దురంగా ఉన్నారు. ఇందుకు కారణం ఆర్థికంగా వెనుక పడటం వీరిని కేవలం ఎన్నికల్లో ఓటరుగా మాత్రమే చుస్తున్నారు.సీట్లుమాత్రం జనాభా రాతిపదికంగా కేటాయింపులు జరగడం లేదు. ఈవిషయాన్ని మైనార్టీ ప్రజలు గుర్తించాలని ఆయన అన్నారు. మైనారిటీకి సముచిత స్థానం కల్పించడం అన్ని పార్టీలు రాజకీయ ప్రాతినిద్యం కల్పించడంపై పోటీపడుతున్నాయి. ఈ కుట్రను మైనార్టీలు గుర్తించి ఎదురునిలవాలని ఆయన పిలుపునిచ్చారు. ఒక వేళ చిన్న చితక స్థానాలు కేటాయించి చేతులు దులుపు కుంటున్నారని అన్నారు. కావున మైనారిటీలకు ప్రత్యేకమైన రిజర్వేషన్ జనాభా ప్రాతిపదికన కేటాయించి కొంతనైనా న్యాయం చేయాలని రియాజ్ పాష డిమాండ్ చేశారు.

# కోదండ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు వెల్లువ

- నందీశ్వరాలయంలో కుటుంబంతో ప్రత్యేక పూజలు
- కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలందరూ బాగుండాలి
- ఆదిభట్ల మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి
- కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఉప్పల భాస్కర్







**యాచారం శాసనసభ న్యూస్ ( జనవరి 02) :** తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సంక్షేమ శాఖ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే కోదండ రెడ్డి కి యాచారం ఆయన స్వగృహంలో ఘనంగా జన్మదిన వేడుకలను గురువారం నిర్వహించారు. ఆయన జన్మదిన వేడుకల సందర్భంగా మండల పరిధిలో నంది వనపర్తి లో నందీశ్వ రాలయంలో పార్టీ కార్యకర్తలతో, నాయకులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నా జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందాలని కోదండ రెడ్డి కోరారు. టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి, ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పల భాస్కర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి పూల బోకెనతో, శాల్వాతో సన్మానించి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతులకు సేవ చేయడానికి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ చైర్మన్ పదవి బాధ్యతలు స్వీకరించడం, రైతులకు భూభారతి తో రెవిన్యూ సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు. ప్రతి పేద రైతుకు వివిధ సమస్యలు పరిష్కరించాలి అని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ప్రజలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా చూడాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మంచి పదవుల్లో పొందాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు దెంది రామ్ రెడ్డి, కొమ్మిడి శ్రీనివాస్ రెడ్డి, కమలాకర్ రెడ్డి, రెడ్డి వెంకట్ రెడ్డి, బిక్షపతి గౌడ్, పాశం జయేందర్, తదితరులు పాల్గొన్నారు.

# పుల్లెముల దశరథ మృతి బాధాకరం

## - బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్.



**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి జనవరి 2 :** చింతపల్లి మండలం కుర్మేడ్ గ్రామానికి చెందిన పుల్లెముల దశరథ మృతి బాధాకరమని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం దశరథ మృత దేహానికి పూల మాల వేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ దశరథ ఆత్మకు శాంతి చేకూర్చాలని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కుర్మేడ్ మాజీ ఎంపీటీసీ కుంభం శ్వేత శ్రీశైలం గౌడ్,మల్లాచారి,కొప్పుల శివ రాజా,యాదయ్య, ఇంద్రకంటి మహేష్,ఇమ్రాన్,శేఖర్,వర్కాల శ్రీకాంత్, బొడ్డు శివ,కురుమేటి వెంకటేష్,యాట శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన వ్యవసాయ మార్కెట్ పాలకవర్గం



**ఇబ్రహీంపట్నం,శాసనసభ న్యూస్ జనవరి 2 :** నూతన సంవత్సరం సందర్భంగా బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డిని గురువారం నాడు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్ రెడ్డి, వైస్ చైర్మన్ మంకాల కరుణాకర్, డైరెక్టర్లు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో ప్రజాపాలనలో తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో ఉండాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీపీసీసీ ప్రధాన కార్యదర్శి భూపతి గళ్ళ మహిపాల్, కొత్త కుర్మ శివకుమార్, ఎ- బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎదుల్ల పాండురంగారెడ్డి. హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాశం అశోక్ గౌడ్, యంజాల్ మున్సిపాలిటీ అధ్యక్షులు కొత్త కురుమ మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రి భాయ్ పూలే రాష్ట్ర మహిళా ప్రతిభా
## పురస్కార్ అవార్డ్ గ్రహీత జ్యోతి పండాల్




**జహీరాబాద్ శాసన సభ దినపత్రిక జనవరి 2 :** ఈ నెల 3న ప్రముఖుల చేతుల మీదుగా ప్రదానం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ ప్రాంతానికి చెందిన జ్యోతి పండాల్ కు ఈ నెల 3న శుక్రవారం హైదరాబాద్ లోని రవీంద్ర భారతి సిటీ కల్చరల్ ఆడిటోరియంలో తెలంగాణ రాష్ట్రం చేత గుర్తింపు పొందిన రాష్ట్ర బిసి ఉమెన్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించే 194వ శ్రీ మతి సావిత్రి భాయ్ పూలే జయంతి ఉత్సవాల సందర్భంగా ప్రముఖులచే అవార్డు ను అందించడం జరుగుతుందని సంస్థ నిర్వాహకులు తెలిపారు. జ్యోతి పండాల్ చేస్తున్న నిరంతర సేవలను గుర్తించి అవార్డును ఇవ్వడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. డిగ్రీ కళాశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు, వృద్ధులకు, మహిళలకు, వితంతువులకు, అన్ని వర్గాల ప్రజలకు ప్రజాప్రతినిధురాలిగా సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. జహీరాబాద్ నియోజకవర్గంలో చెరుకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటానికి మద్దతుగా పని చేశారు. జ్యోతి పండాల్ చారిటబుల్ అండ్ వెల్ఫేర్ ట్రస్ట్ ద్వారా స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. సామాజిక సేవతో పాటు పలు సంఘాలకు బాధ్యులుగా వ్యవహరిస్తున్నందుకు గాను జ్యోతి పండాల్ ను ఎంపిక చేసినట్లు తెలిపారు.

## కడుపునొప్పి భరించలేక
## యువకుడు ఆత్మహత్య



**మంచాల, శాసనసభ న్యూస్ ప్రతినిధి జనవరి 2 :** కడుపునొప్పి భరించలేక పశువుల కొట్టంలో యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంచాల మండలంలో చోటుచేసుకుంది. మంచాల ఇన్స్పెక్టర్ ఏ.మధు తెలిపిన వివరాల ప్రకారం మంచాల మండలం చెన్నారెడ్డిగుడెం గ్రామానికి చెందిన కావలి (జిలమోని) ప్రవీణ్ ముదిరాజ్ తండ్రి బుగ్గ రాములు ముదిరాజ్ 19. గురువారం 2 వ తేదీ 11:30గంటలకు కావాలి బుగ్గ రాములు మేకలు మేపడానికి వ్యవసాయ భూమికి వెళ్లి పశువుల కొట్టానికి వెళ్లగా తాడుతో ఉరి వేసుకొని వేలాడుతూ విగతజీవిగా కనిపించాడు. కొడుకు ప్రవీణ్ ను చూసి ఒకసారిగా దిగ్భ్రాంతికిలోనై కేకలు వేయగా పొలం చుట్టుపక్కల ఉన్న ఆంబోతు రాజు, దివ్య, నిర్మల, శివశంకర్ సంఘటన స్థలానికి వచ్చారు. వారి సహాయంతో ప్రవీణ్ మృతదేహానికి కిందికి దించారు. తండ్రి బుగ్గరాములు మాట్లాడుతూ సంవత్సరం క్రితం అపెండిక్స్ ఆపరేషన్ చేయించామని అప్పటినుంచి కడుపునొప్పి భరించలేక ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. నా కొడుకు ప్రవీణ్ మరణంపై ఎటువంటి అనుమానం లేదని మంచాల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ మధు తెలిపారు.

## 'మైత్రి' కోచింగ్ సెంటర్ లో
## ఉచిత గ్రాండ్ టెస్ట్





**చండూర్ జనవరి 2 (శాసనసభ న్యూస్) :** నల్లగొండ జిల్లా కేంద్రంలోని మైత్రి కోచింగ్ సెంటర్ లో గురువారం టెట్ పరీక్ష పై ఉచిత గ్రాండ్ టెస్ట్ నిర్వహించారు. కోచింగ్ తీసుకుంటున్న అభ్యర్థులే కాకుండా చాలామంది ఇతర ప్రాంతాల నుండి అభ్యర్థులు వచ్చి పరీక్షకు హాజరైయ్యారు. అదేవిధంగా వారి సందేహాలను నివృత్తి చేసుకున్నారు. శుక్రవారం(నేడు) కూడా గ్రాండ్ టెస్ట్ నిర్వహిస్తామని ఈ అవకాశాన్ని టెట్ అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని మైత్రి కోచింగ్ సెంటర్ డైరెక్టర్ పాముల అశోక్ ముదిరాజ్ ఒక ప్రకటనలో తెలియజేశారు.



**ఇబ్రహీంపట్నం,శాసనసభ న్యూస్ ప్రతినిధి జనవరి 2 :** ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఎలిమినేడు గ్రామానికి చెందిన సంఘ సేవకులు, బీసీ సంఘం నాయకులు బజార్ బిక్షపతి నూతన సంవత్సర సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారిని కలిసి శుభాకాంక్షలు తెలిపినారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ నూతన సంవత్సర సందర్భంగా రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఆనందకరమైన జీవితాన్ని గడపాలని అన్నారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో కొట్టాముల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో పనిచేస్తున్న ప్రతి శాఖ పనితీరును
## మెరుగుపరుస్తూ కార్యాచరణ సిద్ధం చేసుకోవాలి





**రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్, శాసనసభ న్యూస్ ప్రతినిధి జనవరి 2 :** సరికొత్త ఆలోచనలు, సరికొత్త ఆశయాలతో 2025 సంవత్సరంలో మరింత పట్టుదలతో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలులో రెట్టింపు ఉత్సహంతో పనిచేసి జిల్లాను మరింత ప్రగతి పథంలోకి తీసుకువెళ్లాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి జిల్లా అధికారులకు సూచించారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి జిల్లా అధికారులతో నూతన సంవత్సరం సందర్భంగా మాట్లాడుతూ ప్రతిశాఖ తన పనితీరును మెరుగుపరుస్తూ నాణ్యతను పెంచుతూ కార్యాచరణ సిద్ధం చేసుకోని ముందుకెళ్ళాని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను మరింత పకడ్బందీగా ప్రజల్లోకి తీసుకెళ్లడమే మనందరి బాధ్యత అని అన్నారు. ప్రతి ఉద్యోగి ఈ రంగారెడ్డి జిల్లాలో పని చేయడం ఒక అదృష్టంగా భావించి తాము తీసుకునే నిర్ణయాలు చేసే పనులు ఎంతో మందికి మేలు జరుతుందని కలెక్టర్ అన్నారు. ప్రతి పనిని పాజిటివ్ ఆలోచనతో చేయాలని అప్పుడే అనుకున్న లక్ష్యాన్ని అధిగమించగలమని, కొత్త ఏడాది కొత్త లక్ష్యంతో ముందుకు వెళ్ళినప్పుడే విజయం సాధించ గలమని ఆయన తెలియజేశారు. ఏదైన సమస్య ఉంటే తన దృష్టి తీసుకువచ్చి పరిష్కరించుకోవచ్చని అధికారుల కు తెలిపారు.నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి ఆధ్వర్యంలో పంచాయతీ సెక్రటరీస్ అసోసియేషన్, మండల పంచాయతీ అధికారుల అసోసియేషన్ సహకారంతో సంక్షేమ హాస్టల్ విద్యార్థుల కొరకు 200 బ్లాంకెట్స్, 100 నోట్ బుక్స్ ను జిల్లా కలెక్టర్ కు అందజేయడం జరిగినది. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, జిల్లా అధికారులు, పంచాయతీ సెక్రటరీలు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసంతోషి మాత 12వ వార్షికోత్సవ కార్యక్రమంలో
## ఎమ్మెల్యే బాలు నాయక్





**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి జనవరి 2 :** చింతపల్లి మండల పరిధిలోని మాల్ వేంకటేశ్వర్ నగర్ గొడుకొండ్ల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించిన శ్రీ సంతోషి మాత 12వ వార్షికోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, సంతోషి మాతను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆ తల్లి ఆశీస్సులతో దేవరకొండ ప్రాంత ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ భవాని పవన్ కుమార్,అంగిరేకుల గోవర్ధన్, అంగిరేకుల గోపాల్,మద్దేల కృష్ణ,ఆలయ కమిటీ చైర్మన్ లక్ష్మణ్, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం,మెరుగైన మౌలిక సదుపాయాలు
## అందించే బాధ్యత మాది,మా ప్రభుత్వానిది
### - కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి







**చండూర్ జనవరి 2 (శాసనసభ న్యూస్):** మునుగోడు నియోజకవర్గంలోని చండూరు - బోడంగిపర్తి గ్రామంలోని బీసీ బాలుర గురుకుల పాఠశాలను సందర్శించి పాఠశాలను, తరగతి గదులను, స్టోర్ రూమ్ను, వంటగదిని, బాత్రూంలను, డ్రైనేజీని క్షుణ్ణంగా పరిశీలించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి. పాఠశాల భవనంలో విద్యార్థులు ప్రశాంతంగా చదువుకునే వాతావరణాన్ని కల్పించడానికి కొన్ని మార్పులకు సూచనలు చేసిన ఎమ్మెల్యే. విద్యార్థులు చన్నీళ్లతో స్నానం చేస్తున్న సమస్యను అధ్యాపకులు రాజ్ గోపాల్ రెడ్డి దృష్టికి తీసుకురాగానే, త్వరలోనే సోలార్ హీటర్ ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.

## దేవరకొండ అదనపు ఎస్పీగా మౌనిక
### - మొట్టమొదటిసారి చింతపల్లి పోలీస్ స్టేషన్ సందర్శన.



**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి జనవరి 2 :** దేవరకొండ అదనపు ఎస్పీగా మౌనిక బుధవారం బాధ్యతలు స్వీకరించారు.మొదటిసారిగా దేవరకొండ పోలీస్ సబ్ డివిజన్‌కు ఐపీఎస్ హొదా కల్పించ డంతో పాటు అధికారిని నియమిం చింది. దేవరకొండ డీఎస్పీగా పనిచేసిన గిరిబాబు హైదరాబాద్ డీజీపీ కార్యాలయాని కి బదిలీ అయ్యారు. హైదరాబాద్ గ్రేహౌండ్స్ విభాగంలో పనిచేసిన మౌనికను ప్రభుత్వం దేవరకొండ సబ్ డివిజన్‌కు అదనపు ఎస్పీగా బదిలీ చేసింది. బుధవారం బాధ్యతలు స్వీకరించిన అనంతరం చింతపల్లి పోలీస్ స్టేషన్ ను సందర్శించి స్టేషన్ రికార్డును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేవరకొండ డివిజన్లో దొంగతనాల నివారణ, రోడ్డు ప్రమాదాలు అరికట్టడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. డివిజన్ పరిధిలో జాతీయ రహదారి విస్తరించి ఉండడంతో ప్రమాదాలు చోటు చేసుకోకుండా చర్యలు చేపడు తామన్నారు. డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లను సందర్శించి కేసులు పెండింగ్లో లేకుండా చూస్తానని అన్నారు. ఈకార్యక్రమంలో నాంపల్లి సీఐ నవీన్ కుమార్, చింతపల్లి ఎస్ఐ యాదయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ధ్యేయంగా
## కేంద్ర సర్కార్:బోసుపల్లి ప్రతాప్.




**తుర్కయంజాల్,జనవరి 02(శాసన సభ ) :** రైతులను అభివృద్ధి పథంలో తీసుకెళ్లడమే లక్ష్యంగా పీఎం కిసాన్ యోజన పథకం నిధులను రూ. 6వేల నుంచి రూ. 10వేలకు పెంచారనిబీజేపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు బోసుపల్లి ప్రతాప్ అన్నారు.తుర్కయంజాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం మోదీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను హర్షించదగ్గ విషయం అన్నారు.గతంలో ఇచ్చే సబ్సిడీ కంటే నూతన సంవత్సరంలో రూ. 3,850కోట్లను పెంచారని తెలిపారు.రైతు సంక్షేమమే ధ్యేయంగా కేంద్ర సర్కార్ పనిచేస్తోందని, రైతులను ఆదుకోవడమే ధ్యేయంగా ప్రధాని మోదీ అనేక చర్యలు తీసుకుంటున్నారని తెలియ జేశారు.కేంద్ర ప్రభుత్వ పథకాలను, మోదీ చేస్తున్న అభివృద్ధి ఫలాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరువచేసేందుకు బీజేపీ కార్యకర్తలు, నాయకులు విశేషంగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో పార్టీ సంస్థాగత నిర్మాణానికి సభ్యత్వ నమోదు, బూత్ కమిటీల ఎంపిక పూర్తయినట్లు తెలిపారు. మొత్తం 52 బూత్‌లకు గాను 29 బూత్ కమిటీలు పూర్తిచేశారని, మొత్తం 5,900 సభ్యత్వం పూర్తయినట్లు వెల్లడించారు. 42మంది క్రియాశీల సభ్యులను నమోదు చేశామన్నారు. మిగతా బూత్ కమిటీలను వారం రోజుల్లో పూర్తిచేసి రాష్ట్ర కార్యాలయానికి పంపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చా కోశాధికారి బచ్చిగళ్ల రమేష్, బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు తూళ్ల నర్సింహగౌడ్, ఎఫ్ఎస్‌సీఎస్ వైస్ చైర్మన్ కొత్త రాంరెడ్డి, కందాల బలదేవ్‌రెడ్డి, ఎలిమినేటి నర్సింహారెడ్డి, యూసుఫ్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు కొమిరిశెట్టి భిక్షపతి, గజ్జెల నర్సింహారెడ్డి, సింగిరెడ్డి రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 3 మహిళా
## ఉపాధ్యాయ దినోత్సవం




**చండూర్ జనవరి 2 (శాసనసభ న్యూస్) :** భారతదేశం లో విద్యతోనే వనితకు విముక్తి సాధ్యమన్న సంస్కర్త, ఆధునిక భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు, బహుజన చైతన్య స్ఫూర్తి మహత్మ జ్యోతిరావు పూలే సతీమణి సావిత్రిబాయి పూలే జయంతి జనవరి 3 తేదీన మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరపాలని ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన ప్రజా ప్రభుత్వం.

## చెరువుల పునరుద్ధరణకు రూ.2 కోట్ల 43లక్షలు

**శాసనసభ / హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చెరువుల పునరుద్ధరణ పనుల నిమిత్తం రూ. 2 కోట్ల 43లక్షలు మంజూరుచేస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. వనపర్తి నియోజకవర్గంలోని పెద్దమందడి పెద్దచెరువుకు రూ. కోటి 12లక్షలు,దొడ గుంటపల్లి చెరువుకు రూ. 76లక్షలు,వెల్టూరు చెరువుకు రూ. 66. 50లక్షలు నిధులు మంజూరు చేసిందని వెల్లడించారు. చెరువుల పునరుద్ధరణలు చేయడం ద్వారా 1500 నుంచి 2వేల ఎకరాలకు నిరాటంకంగా సాగునీరు అందించవచ్చు అన్నారు.

# గులాబీ సైనికుల పోరాట స్ఫూర్తికి సలాం చేస్తున్నా..



శాసనసభ / హైదరాబాద్ : ప్రాణ సమానులైన మన బీఆర్ఎస్ తోబుట్టువుల్లారా.. గత ఏడాది కాలంగా ఈ కాంగ్రెస్ నిరంకుశ పాలనపై గులాబీ సైనికులందరూ కనబరిచిన పోరాట స్ఫూర్తికి పేరుపేరునా ప్రతి ఒక్కరికి శిరస్సువంచి సలాం చేస్తున్నానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్‌లో తెలిపారు.గెలుపు ఓటములతో నిమిత్తం లేకుండా.. మీరు క్షేత్రస్థాయిలో కనబరిచిన కదనోత్సాహం.. రాష్ట్ర స్థాయిలో పని చేసే నాయకత్వంలో కూడా మాటలకందని స్థాయిలో కొండంత స్ఫూర్తి నింపిందని తెలిపారు. తెలంగాణ గ్రామ గ్రామాన ఉన్న గులాబీ సైనికులు.. రాష్ట్ర ప్రజల పక్షాన విరామం ఎరుగని పోరాటం చేస్తున్నారని అన్నారు. అబద్ధాల పునాదులపై అధికారంలోకి వచ్చిన ఈ తుగ్లక్ పాలన వల్ల కష్టకాలంలో ఉన్న రైతుల పక్షాన మీరు పోరాడారు.. నేతన్నల గొంతుకై మీరు నిలిచారు.. మహిళా సమస్యలపై మీరు గర్జించారు.. బడుగు బలహీనవర్గాల ప్రజల గళమయ్యారు.. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల పక్షాన సమరభేరి మోగించారు.. నిరుద్యోగుల హక్కుల కోసం కాంగ్రెస్ సర్కారును నిలదీశారు.. ఎన్నికల్లో ఇచ్చిన గ్యారెంటీల గారడీని ప్రజాక్షేత్రంలో ఎండగట్టారని కేటీఆర్ తెలిపారు."మూసీలో మూటలవేట" నుంచి "లగచర్ల లడాయి" వరకూ.. అన్యాయం జరిగిన ప్రతిచోటా బాధితుల పక్షాన మీరు కొట్లాడారని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల గుండెచప్పుడును అడుగుడుగునా మీరు ప్రతిధ్వనించారు.. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలు కాపాడేందుకు మీరు చేసిన పోరాటాలు.. చరిత్రపై చెరగని సంతకాలు అని అన్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్యలను అత్యంత సమర్థంగా తిప్పికొట్టిన సందర్భాలు.. ఈ పోరాట పథంలో నిలిచి ఉండే మైలురాళ్లని చెప్పారు. తెలంగాణ ప్రజల కోసం గల్లీ నుంచి ఢిల్లీ దాకా.. అసమర్థ, అనాలోచిత కాంగ్రెస్ విధానాలపై బీఆర్ఎస్ శ్రేణులు మోగించిన "జంగ్ సైరన్" ముఖ్యమంత్రికి ముచ్చెమటలు పట్టించిందని తెలిపారు. మీ అలుపెరగని పోరాటాల వల్లే అదానీ ఆశ జూపిన రూ.100 కోట్లను ప్రభుత్వం వెనక్కి ఇవ్వాల్సి వచ్చిందన్నారు. లగచర్ల లడాయి.. యావత్ దేశం ముందు నియంతృత్వ కాంగ్రెస్ ను దోషిగా నిలబెట్టిందని ఆరోపించారు. ఎన్నో అక్రమ కేసులు పెట్టినా.. ప్రభుత్వం ఎంత వేధించాలని చూసినా.. మొక్కవోని ధైర్యంతో మీరు నిలబడ్డ తీరు అపూర్వం.. అసాధారణం.. చారిత్రాత్మకమని కొనియాడారు.దశాబ్దాలపాటు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను.. కుక్కలు చింపిన విస్తరిలా మార్చే కాంగ్రెస్ కుట్రలను అడుగడుగునా ప్రశ్నిద్దాం ! నిలదీద్దాం!! అడ్డుకుందాం!!! అని కేటీఆర్ పిలుపునిచ్చారు. మన పార్టీకి పునాది రాళ్లు మీరే.. మన %దీ=వా%కు మూలస్తంభాలు మీరే.. మన గులాబీ జెండాకు.. వెన్నుముక మీరే అన్నారు. పార్టీ తరఫున నిలబడి.. కలబడే.. నేటి అలుపెరగని పోరాట యోధులే.. రేపటి తెలంగాణ రాజకీయ ముఖచిత్రంపై బీఆర్ఎస్ పక్షాన మెరిసే.. వజ్రాయుధాలు అని అభివర్ణించారు. గులాబీ సైనికులందరికీ గుండెల నిండా మరోసారి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా సావిత్రిబాయి పూలే జయంతి



శాసనసభ / హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. సావిత్రి బాయి పూలే జయంతి జనవరి 3వ తేదీని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా డిక్లేర్ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.ఇకపై ప్రతి ఏడాది జనవరి 3వ తేదీన మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించాలని అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు.అవసమైన అన్ని ఏర్పాట్లు చేయాలని విద్యాశాఖకు సూచించారు. ఈ వేడుకలకు విద్యాశాఖ నుంచి బడ్జెట్ కేటాయించాలని స్పష్టం చేశారు.ప్రతి సంవత్సరం ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతుందని సీఎస్ శాంతికుమారి స్పష్టం చేశారు.విద్యతోనే వనితకు విముక్తి సాధ్యమన్న సామాజిక సంస్కర్త, ఆధునిక భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు, బహుజన చైతన్య స్ఫూర్తి మహాత్మ జ్యోతిరావుపూలే సతీమణి సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరపాలని నిర్ణయించామని ప్రభుత్వం ఉత్తర్వుల్లో వెల్లడించింది. కాగా, సావిత్రిబాయి పూలే ఆశయాల సాధనకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.భారత సమాజంలో చారిత్రాత్మక మార్పునకు సావిత్రిబాయి పూలే పునాది వేశారన్నారు. మహిళల విద్యకు ప్రాధాన్యం కల్పించి, అణిచివేయబడిన వర్గాలకు న్యాయం అందించేందుకు తమ జీవితాన్ని అర్పించారని కొనియాడారు. లింగ వివక్ష, కుల అసమానతలపై ఆమె చేసిన పోరాటం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమన్నారు. సావిత్రిబాయి ఆశయాలను సాధించేందుకు తమ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని సీఎం రేవంత్ చెప్పారు.మహిళల సాధికారత, ఆడబిడ్డలకు అన్ని రంగాల్లో ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు అవసరమైన నైపుణ్యాల వృద్ధికి ప్రజా ప్రభుత్వం ఇప్పటికే పలు కార్యక్రమాలు చేపట్టిందని సీఎం తెలిపారు. బీసీలు, బడుగు, బలహీన వర్గాల సామాజిక, రాజకీయ అభ్యున్నతికి రాష్ట్రంలో సమగ్ర ఇంటింటి సర్వేను ఇటీవల పూర్తి చేసిందని గుర్తు చేశారు. మహిళలను అక్షరాస్యులను చేయడానికి సావిత్రిబాయి పూలె ఎంతో శ్రమించారని, ఆమె త్యాగాన్ని, కృషికి గుర్తింపుగా రాష్ట్ర వ్యాప్తంగా మహిళ టీచర్లు సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ఘనంగా నిర్వహించుకోవాలని సీఎం రేవంత్ పిలుపునిచ్చారు.

# ప్రభుత్వ భూమి కబ్జా చేసే ఎవరినైనా, నా చుట్టమైనా సరే, కఠిన చర్యలు తీసుకుంటాం

**- మునుగోడు నియోజకవర్గం లో ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తే ఊరుకునేది లేదు**

**- నకిలీ పత్రాల ద్వారా ప్రభుత్వ భూమిని కబ్జా చేసే వారిని ఎవ్వరినీ ఉపేక్షించం**

## అన్ని మండల కేంద్రాల్లో భూకబ్జాల నివారణ కోసం ప్రత్యేక డ్రైవ్ చేపట్టండి - కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి





చండూర్ జనవరి 2 (శాసనసభ న్యూస్) : మండల కేంద్రాలలో ప్రభుత్వ కార్యాలయాన్ని ఒకే చోట నిర్మించేలా,విద్యా సంస్థలన్నీ ఒకే ప్రాంగణంలో ఉండేలా ప్రణాళిక రూపొందిస్తున్నామని,ఆయా మండల కేంద్రాలలో ఎంత ప్రభుత్వం భూమి ఉన్నదో సర్వే చేసి పొజిషన్ తీసుకోవాలని రెవిన్యూ అధికారులకు సూచించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గతపది సంవత్సరాలుగా ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమయ్యాయని, దొంగ పట్టాలు సృష్టించి ప్రభుత్వ భూములు కబ్జా చేశారని, వాటిని గుర్తించి రికవరీ చేయాలని అవసరమైతే వారిపై కేసులు పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులకు తెలిపారు.

# ప్రజాభవన్‌లో సంచార చేపల విక్రయ వాహనాల ప్రారంభం..



శాసనసభ / హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం వినూత్న కార్యక్రమాలను తీసుకొస్తుంది. ఈ క్రమంలో మంత్రి సీతక్క రేపు సంచార చేపల విక్రయ వాహనాలను ప్రారంభించనున్నారు.ప్రజా భవన్ వేదికగా ఉదయం 9.30 గంటలకు మంత్రి వాహనాలను ప్రారంభించను న్నారు. తొలి విడతలో 25 వాహనాలను లబ్దిదారులకు అందచేయనున్నారు మంత్రి సీతక్క. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద సెర్ప్ ద్వారా స్వయం సహాయక బృందాలకు సంచార చేపల విక్రయ వాహనాలను అందజేయనున్నారు. చేపల విక్రయంలో ఉన్న ఆసక్తి గల లను జిల్లా మత్స్య అధికారులు, డిఆర్‌డిఓలు ఎంపిక చేశారు. పచ్చి చేపలతో పాటు చేపల వంటకాలను విక్రయించేలా సంచార చేపల విక్రయ వాహనాలు ఉండనున్నాయి.వాహనాల్లో చేపలు, వంటకాలు తయారీ చేసి మార్కెట్లు, రద్దీ ప్రాంతాల్లో విక్రయించే సౌకర్యం ఉంది. మొదటి దశలో జిల్లాకు ఒక వాహనం చొప్పున 32 వాహనాలు మంజూరు చేయనున్నారు. ఒక్కో వాహనం ఖరీదు రూ.10 లక్షలు.. ఫ్యాబ్రికేషన్‌తో కలిపి రూ. 10.38 లక్షలు ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి మత్స్య యోజన పథకంతో అనుసంధానం చేసి.. 60 శాతం సబ్సిడీతో నాలుగు లక్షల రూపాయలకే మహిళా సంఘాలకు కేటాయించనున్నారు. మిగిలిన మొత్తాన్ని బ్యాంకుల ద్వారా వడ్డీ లేని రుణాల రూపంలో సెర్ప్ సమకూర్చనున్నారు. మహిళా స్వయం సహాయక సంఘాల ఆర్థిక పురోగాభివృద్ధికి మొబైల్ ఫిష్ రిటైయిల్ అవుట్ లెట్స్ దోహదపడనున్నాయి.

# ఈ 5 పదార్థాలు ఎముకల నుండి కాల్షియంను పీల్చుకుంటాయి



ఎముకల గురించి వాస్తవాలు: కాల్షియం మన శరీరానికి చాలా ముఖ్యమైన ఖనిజం, ఇది ఎముకలు మరియు దంతాలను బలంగా ఉంచడంతో పాటు మన రక్తపోటు, కండరాలు మరియు నాడీ వ్యవస్థ యొక్క **సరైన పనితీరులో సహాయపడుతుంది.**

శరీరంలో క్యాల్షియం లోపిస్తే ఎముకలు బలహీనపడి రకరకాల అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. అయితే శరీరంలోని కాల్షియంను తొలగించి, ఎముకలను బలహీనపరిచే కొన్ని ఆహారాలు ఉన్నాయని మీకు తెలుసా? మీరు దూరంగా ఉండవలసిన ఆ ఆహారాలు ఏమిటో మాకు తెలియజేయండి.

**శీతల పానీయం (సోడా)**

శీతల పానీయాలు, ముఖ్యంగా శీతల పానీయాలు, ప్రతి పార్టీ లేదా ఫంక్షన్‌లో భాగంగా మారతాయి. అయితే వీటిని ఎక్కువగా తాగడం వల్ల శరీరంలో కాల్షియం లోపం ఏర్పడుతుంది. ఈ పానీయాలలో ఫాస్పోరిక్ ఆమ్లం కనిపిస్తుంది, ఇది శరీరం నుండి కాల్షియం శోషణను నిరోధిస్తుంది. ఫలితంగా, ఎముకలలో కాల్షియం క్రమంగా తగ్గడం ప్రారంభమవుతుంది. అందువల్ల, మీరు ఎముకలను ఆరోగ్యంగా ఉంచుకోవాలనుకుంటే, శీతల పానీయాల వినియోగాన్ని తగ్గించండి.

**ఎరుపు మరియు ప్రాసెస్ చేసిన మాంసం**

ఎర్ర మాంసం (ఉదా. కండర మాంసం) మరియు ప్రాసెస్ చేసిన మాంసాలు (ఉదా. సాసేజ్, బేకన్, హాట్ డాగ్‌లు) అధికంగా తీసుకోవడం వల్ల యూరిక్ యాసిడ్ సమస్యలకు దారి తీయవచ్చు, ఇది ఎముకలను ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది. ఈ పదార్థాలు శరీరంలో కాల్షియం శోషణను ప్రభావితం చేస్తాయి మరియు ఎముకలను బలహీనపరుస్తాయి. అందువల్ల, ఎముకల ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలంటే, ఈ ఆహారాలను తీసుకోవడం పరిమితం చేయాలి.

**కేకులు, మిఠాయిలు మరియు కుకీలు**

కేకులు, మిఠాయిలు మరియు కుకీలు వంటి తీపి మరియు ప్రాసెస్ చేసిన ఆహారాలలో అధిక చక్కెర మరియు శుద్ధి చేసిన కార్బోహైడ్రేట్లు ఉంటాయి, ఇవి కాల్షియం శోషణకు ఆటంకం కలిగిస్తాయి. అదనంగా, ఈ ఆహారాలు శరీరంలో మంటను కలిగిస్తాయి, ఇది ఎముకలను మరింత బలహీనపరుస్తుంది. అందువల్ల, ఈ మితిమీరిన తీపి పదార్థాలను క్రమం తప్పకుండా తినకుండా ఉండండి మరియు ఆరోగ్యకరమైన స్నాక్స్‌ను ఎంచుకోండి. **4. టీ** టీలో కెఫీన్ ఉంటుంది, ఇది శరీరంలో కాల్షియం శోషణను తగ్గిస్తుంది. మీరు ఎక్కువగా టీ తాగితే,అది మీ ఎముకలకు ప్రమాదకరం. టీ లేదా కాఫీ తీసుకోవడం, ముఖ్యంగా కెఫీన్ ఎక్కువగా ఉన్నవారు, ఎముకల నుండి కాల్షియంను తొలగించి, బలహీనమైన ఎముకలకు కారణమవుతుంది. అందువల్ల,టీ తీసుకోవడం పరిమితం చేయండి మరియు ఎక్కువ నీరు లేదా ఇతర కాల్షియం అధికంగా ఉండే పానీయాలను త్రాగండి. **మద్యం** ఆల్కహాల్ అధికంగా తీసుకోవడం ఎముకల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఆల్కహాల్ శరీరంలో కాల్షియం శోషణను తగ్గిస్తుంది మరియు ఎముకలను బలహీన పరుస్తుంది. ఇది ఎముకలు సుద్దగా మారడానికి మరియు ఎముక పగుళ్ల ప్రమాదాన్ని పెంచుతుంది. మీరు మీ ఎముకలను బలంగా ఉంచుకోవాలనుకుంటే, మీ ఆల్కహాల్ తీసుకోవడం పరిమితం చేయండి.

**ఆయిల్ ఫుడ్స్** సమోసా, వేయించిన చికెన్, పకోడీ మొదలైన నూనె పదార్థాలు ఎముకలకు హానికరం. వాటిలో అధిక కొవ్వు మరియు అసమతుల్య కొవ్వులు పుష్కలంగా ఉంటాయి, ఇవి శరీరంలో మంటను కలిగిస్తాయి. ఫలితంగా, కాల్షియం శోషణ ప్రభావితం కావచ్చు, దీనివల్ల ఎముకలు బలహీనపడతాయి. పరిమిత పరిమాణంలో ఈ ఆహారాలను తినండి మరియు ఆరోగ్యకరమైన, తేలికపాటి భోజనం తినండి. ఎముకలకు కాల్షియం ముఖ్యమైనది మరియు దాని సరైన శోషణకు సమతుల్య ఆహారం అవసరం. మీరు మీ ఎముకలను బలంగా మరియు ఆరోగ్యంగా ఉంచుకోవాలనుకుంటే,ఈ ఆహారాలను మీ తీసుకోవడం పరిమితం చేయండి లేదా వాటిని పూర్తిగా నివారించండి:

చల్లని పానీయం
ఎరుపు మరియు ప్రాసెస్ చేసిన మాంసాలు
కేకులు, మిఠాయిలు, కుకీలు
మరింత టీ మరియు కాఫీ
అధిక మద్యం
నూనె మరియు వేయించిన ఆహారాలు

బదులుగా, పాలు, పెరుగు, ఆకు కూరలు, తాజా పండ్లు, గింజలు మరియు గింజలు మొదలైన కాల్షియం అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోండి. మీరు క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం మరియు ఎముకలను బలపరిచే అలవాట్లను అనుసరించడం ద్వారా మీ ఎముకలను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.

# కేటీఆర్ తప్పు చేయకపోతే నిర్దోషిగా నిరూపించుకోండి..



శాసనసభ / హైదరాబాద్ : పాన్ ఇండియా స్టార్ పుష్ప (అల్లు అర్జున్) అరెస్ట్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాన్ ఇండియా సీఎం అయ్యారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు.అలైన్మెంట్ మార్చి రైతులను మోసం చేయాలని బీఆర్ఎస్ ప్లాన్ చేసిందని ఎంపీ దుయ్యబట్టారు.విషయంలో దోచుకునే, దాచుకునే అలవాటు కాంగ్రెస్ పార్టీకి లేదని అభిప్రాయపడ్డారు.7 వేల కోట్ల ప్రాజెక్టు.. కానీ కాస్ట్ కంటే ఎక్కువ 12 వేల కోట్లు తిన్నారని కేటీఆర్ అంటున్నారు.. కేటీఆర్ పిచ్చి మాటలు చూస్తే.. భయం వెంటాడుతుంది అని తెలిసిపోతుందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షాన్ని బతికిస్తుంది.. వాళ్ల లాగా తప్పుడు కేసులు బనాయించే పార్టీ కాదని పేర్కొన్నారు. తమ తప్పులు ఉంటే ప్రతిపక్షాలు హెచ్చరించాలి తప్ప.. కేవలం రాజకీయం కోసమే మాట్లాడుతున్నారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు.కేటీఆర్, హరీష్, కవిత ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని ఎంపీ చామల ఆరోపించారు. కేటీఆర్ ఫార్ములా ఈ రేస్ కేసు పై ఒక్కో రోజు ఒక్కో స్టేట్మెంట్ ఇస్తున్నాడు.. రూ.56 కోట్లు బదిలీ చేసింది వాస్తవం అంటావు..కచ్చితంగా జైలుకు వెళ్తారని ఎంపీ ఆరోపించారు. బీఆర్ఎస్ హయములో ఐఏఎస్ అధికారులకు సింగల్ విండో ద్వారా ఆదేశాలు వెళ్ళేవి.. తమ హయంలో మల్టీపుల్ నుండి ఆదేశాలు ఐఏఎస్‌లకు ఆదేశాలు వెళ్తాయని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.



# దీప్తి జీవాంజికి విశిష్ట క్రీడా పురస్కారం

పారిస్‌లో జరిగిన పారా ఒలంపిక్స్ 400 మీటర్ల పరుగు పందెంలో భారత్ తరఫున కాంస్య పతకం సాధించిన తెలంగాణ యువ అథ్లెట్, వరంగల్ ముద్దుబిడ్డ దీప్తి జీవాంజి విశిష్ట క్రీడా పురస్కారం అర్జున అవార్డు 2024కు ఎంపిక కావడంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభినందనలు తెలియ జేశారు.

తెలంగాణ యువ క్రీడాకారులు మరింతగా రాణించాలని, యంగ్ ఇండియా స్పోర్ట్ యూనివర్సిటీ, రాష్ట్ర వ్యాప్తంగా నిర్మాణం కానున్న స్పోర్ట్ కాంప్లెక్స్‌లు అందుకు దోహదపడతాయని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పేర్కొన్నారు. 2024లో వివిధ క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ధ్యాన్ చంద్ ఖేల్ రత్న అవార్డుకు ఎంపికైన గుకేశ్ దొమ్మరాజు (చెస్), హర్‌ప్రీత్ సింగ్ (హాకీ), ప్రవీణ్ కుమార్ (ప్యారా అథ్లెటిక్స్), మను బాకర్ (షూటింగ్)లకు కూడా సిఎం అభినందనలు తెలియజేశారు. అంతర్జాతీయ, జాతీయ క్రీడల్లో సత్తా చాటే యువ క్రీడాకారులను ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. ఈ నేపథ్యంలోనే స్పోర్ట్ పాలసీలో భాగంగా సిఎం చేతుల మీదుగా కోటి రూపాయలు, కోచ్ నాగపురి రమేశ్‌కు రూ. 10 లక్షల నగదు బహుమతిని గతంలోనే ప్రభుత్వం అందజేసింది. అదే సమయంలో దీప్తికి గ్రూప్-2 స్థాయి ప్రభుత్వ ఉద్యోగంతో పాటు వరంగల్‌లో 500 గజాల స్థలం కేటాయించాని నిర్ణయించారు.

దీప్తి జీవాంజికి కేంద్ర ప్రభుత్వం అర్జున అవార్డు ప్రకటించడంపై మంత్రి కొండా సురేఖ హర్షం వ్యక్తం చేశారు. మానసిక సామర్థ్య సమస్యలతో బాధపడుతున్నప్పటికీ, కుంగిపోకుండా, విధిని ఎదిరించి తన శక్తిసామర్థ్యాలను ప్రపంచానికి చాటిన అథ్లెట్ దీప్తి జీవాంజి ప్రస్థానం ఎందరికో స్ఫూర్తినిచ్చిందని మంత్రి సురేఖ అన్నారు. దీప్తి జీవాంజికి తమ సహకారం ఎల్లవేళలా ఉంటుందని మంత్రి తెలిపారు. దీప్తి మరెన్నో కీర్తి శిఖరాలను అధిరోహించాలని మంత్రి సురేఖ ఆకాంక్షించారు. రాష్ట్రాన్ని క్రీడారంగంలో అత్యున్నతంగా తీర్చిదిద్దేందుకు సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం పక్కా వ్యూహంతో ముందుకు సాగుతుందని మంత్రి సురేఖ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యాచరణలో భాగంగా ఈ మధ్యే యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్ యూనివర్సిటీ బిల్లు చట్టసభల్లో ఆమోదం పొందిన విషయాన్ని మంత్రి సురేఖ గుర్తు చేశారు. సిఎం కప్ పేరుతో పోటీలు నిర్వహించి గ్రామీణుల్లో దాగిన ప్రతిభను వెలికితీస్తున్నామన్నారు. త్వరలోనే అత్యుత్తమ క్రీడాపాలసీని తీసుకొచ్చి దేశంలోనే క్రీడల రాజధానిగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.

# అమ్మాయికి న్యూఇయర్ విషెస్ చెప్పినందుకే..! యువకుడి ఆత్మహత్య




శాసనసభ / హైదరాబాద్: రాజన్న సిరిసిల్ల జిల్లాలో విషాద ఘటన చోటు చేసుకుంది. తన క్లాస్‌మెట్ అయిన అమ్మాయికి న్యూఇయర్ విషెస్ చెప్పిన ఓ బాలుడు.. సాయంత్రానికి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.అయితే,అమ్మాయి కుటుంబసభ్యులు అతడిపై దాడి చేయడంతోనే బాలుడు మనస్తాపంతో ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తోంది. రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం భీముని మల్లారెడ్డి గ్రామంలో ఈ ఘటన చోటు చేసుకుంది.ఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. భీమునిమల్లారెడ్డికి చెందిన శివకిశోర్(17) అనే 10వ తరగతి విద్యార్థి.. అదే గ్రామానికి చెందిన తన క్లాస్‌మెట్ అమ్మాయికి న్యూఇయర్ విషెస్ చెప్పాడు. ఈ క్రమంలో శివకిషోర్‌పై విద్యార్థిని కుటుంబసభ్యులు, బంధువులు దాడికి పాల్పడ్డారు. దీంతో మనస్తాపానికి గురైన శివకిశోర్ ఆత్మహత్య చేసుకున్నాడు. శివకిశోర్ ఆత్మహత్య విషయం తెలుసుకున్న అమ్మాయి కుటుంబసభ్యులు పరారయ్యారు. అంతకుముందు మృతుడి తల్లికి కూడా అమ్మాయి కుటుంబసభ్యులు బెదిరింపులకు గురిచేయడం గమనార్హం. ఈ నేపథ్యంలో శివకిశోర్ ఆత్మహత్యకు కారణమైన అమ్మాయి కుటుంబసభ్యులు, బంధువులపై కఠిన చర్యలు తీసుకోవాలనిమృతుడి కుటుంబసభ్యులు, గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. దర్యాప్తు చేస్తున్నారు. నిందితులను పట్టుకునేందుకు ఉన్నతాధికారులు ప్రత్యేక టీం ఏర్పాటు చేసి గాలింపు చేపట్టారు. శివకిశోర్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. శివకిశోర్ ఆత్మహత్యతో అతని కుటుంబంతోపాటు స్థానికంగా విషాద ఛాయలు అలుముకున్నాయి.

శాసనసభ
శుక్రవారం 03 జనవరి - 2025

## నాలుగు వారాలు.. ప్రపంచవ్యాప్తంగా

# 'పుష్ప2' వసూళ్లివే!




ఇండియన్ బాక్సాఫీస్ వద్ద అల్లు అర్జున్ 'పుష్ప2: ది రూల్' హవా కొనసాగుతోంది. సుకుమార్ దర్శకత్వంలో రూపొందిన ఈ యాక్షన్ థ్రిల్లర్ నాలుగు వారాల్లో రికార్డు వసూళ్లు సాధించినట్లు చిత్ర బృందం తెలిపింది. ఇప్పటివరకూ రూ.1799 కోట్లకు (గ్రాస్) పైగా వసూళ్లను రాబట్టింది. ఈ విషయాన్ని తెలియజేస్తూ సరికొత్త పోస్టర్‌ను పంచుకుంది.'పుష్ప2: ది రూల్' రికార్డు బ్రేకింగ్ రన్‌తో ఇండియన్ బాక్సాఫీస్‌ను రూల్ చేస్తోంది. వైల్డ్ ఫైర్ బ్లాక్‌బస్టర్ నాలుగు వారాల్లో ప్రపంచవ్యాప్తంగా రూ.1799 కోట్ల గ్రాస్‌ను వసూలు చేసింది" -ఎక్స్ వేదికగా చిత్ర బృందం మరోవైపు పుష్పరాజ్ నటనకు ఉత్తరాది ప్రేక్షకులు ఫిదా అవుతున్నారు. హిందీ వెర్షన్ ఒక్కటే ప్రపంచవ్యాప్తంగా రూ.1000 కోట్లు (గ్రాస్) వసూలు చేసినట్లు ట్రేడ్ వర్గాలు అంచనా వేశాయి. భారతీయ సినీ చరిత్రలో ఇప్పటివరకూ ఏ హిందీ వెర్షన్ సినిమా సాధించని రికార్డుగా చెబుతున్నారు. అలాగే టికెట్ల విక్రయంలోనూ 'పుష్ప2' సరికొత్త రికార్డు సృష్టించింది. బుక్‌మై షోలో 19.5మిలియన్ టికెట్లు విక్రయమయ్యాయి. ఇప్పటివరకూ 'బాహుబలి2' పేరిట ఉన్న రికార్డును 'పుష్ప2' బద్దలు కొట్టింది.ప్రస్తుతం సగటు సినీ ప్రేక్షకుడిని తొలిచేస్తున్న ప్రశ్న ఇది. 'పుష్ప2' రూ.2వేల కోట్ల కలెక్షన్ల మార్కును దాటుతుందా?దక్షిణాదిలో పుష్పరాజ్ హవా కొనసాగనుంది. బాలీవుడ్‌లో 'పుష్ప2' రన్ మరికొంతకాలం సాగే అవకాశం ఉంది. అదే జరిగితే రూ.2వేల కోట్లు సులభమేనని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి.

# 15ఏళ్ల పాటు అతడి ప్రేమలో మునిగిపోయిన కీర్తి సురేష్.చివరికి ?

స్టార్ హీరోయిన్ కీర్తి సురేష్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. రీసెంటుగా తన బోయ్ ఫ్రెండ్ ఆంటోనిని పెళ్లి చేసుకుంది. ప్రేమ పెళ్లి గురించి నిన్న మొన్నటి దాకా చాలా సీక్రెట్ గా ఉన్న కీర్తి సురేష్..పెళ్లి మరో రెండు వారాలు ఉంది అనగా మీడియాకు లీక్స్ ఇస్తూ ఓపెన్ అయింది. హీరోయిన్ గా ఇప్పటికే ఎంతోమంది అభిమానుల హృదయాలను దోచేసిన కీర్తి సురేష్ తన మనసు మాత్రం తన స్నేహితుడు ఆంటోనికి అప్పజెప్పింది. ఐతే వీరిద్దరి ప్రేమ అనుబంధం చాలా సీక్రెట్ గా కొనసాగింది.కీర్తి సురేష్ సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చిన టైం లోనే పీకల్లోతు ప్రేమలో ఉంది. కానీ ఆ విషయాన్ని ఎవరికీ చెప్పకుండా దాచింది. ఇంటర్ లోనే ఆంటోనితో ప్రేమలో పడిందట కీర్తి సురేష్. 2010 లోనే అతను తనకు ప్రపోజ్ చేశాడని ఐతే 2016 నుంచి మా లవ్ నెక్స్ట్ లెవెల్ కి వెళ్లిందంటూ చెప్పుకొచ్చింది కీర్తి సురేష్. తను ఇచ్చిన ప్రామిస్ రింగ్ ని తీయకుండా అలానే ఉంచుకున్నానని%ో% మా పెళ్లి ఒక కల అని.. అది ఇంత ఘనంగా జరిగినందుకు సంతోషంగా ఉందని కీర్తి తెలిపింది.ఐతే కీర్తి సురేష్ 15 ఏళ్ల ప్రేమ గురించి తెలిసిన ఆడియన్స్ ఆశ్చర్యపోతున్నారు. ఇన్నాళ్లు తెర మీద ప్రతి సినిమాలో హీరోలను ప్రేమిస్తూ వచ్చిన అమ్మడు రియల్ లైఫ్ లో తన మనసును నచ్చినోడికి 15 ఏళ్ల క్రితమే ఇచ్చేసిందా ఎంత మోసమా అంటూ ఫన్నీ కామెంట్స్ చేస్తున్నారు. కీర్తి సురేష్ అభిమానులు మా హీరోయిన్ హ్యాపీ.. తన కెరీర్ లోఎంతో సపోర్ట్ గా నిలుస్తూ వచ్చాడని చెప్పుకొచ్చింది. అంతేకాదు తను చాలా అందుకే ఫోటోలకు సరిగా స్టిల్స్ కూడా ఇవ్వలేదని అంటుంది కీర్తి సురేష్.









# 'గేమ్ ఛేంజర్' సెన్సార్ పూర్తి.. నిడివి ఎంతంటే!

రామ్‌చరణ్ కథానాయకుడిగా శంకర్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'గేమ్ ఛేంజర్' . కియారా అడ్వాణీ కథానాయిక.భారీ బడ్జెట్‌తో నిర్మాత దిల్‌రాజు ఈ మూవీని నిర్మించారు. సంక్రాంతి కానుకగా జనవరి 10న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది. తాజాగా ఈ సినిమా సెన్సార్ పనులు పూర్తి చేసుకున్నట్లు చిత్రబృందం తెలిపింది. పొలిటికల్ థ్రిల్లర్‌గా రానున్న ఈ చిత్రానికి సెన్సార్ బోర్డ్ యూ/ఏ సర్టిఫికెట్ జారీ చేసింది. 165.30 నిమిషాల (2:45 గంటలు) రన్‌టైమ్‌తో ఈ సినిమా అలరించడానికి సిద్ధమైంది.'గేమ్ ఛేంజర్' ట్రైలర్ కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూ స్తున్నారు. ఇటీవల విదేశాల్లో ఈ సినిమా ప్రీ రిలీజ్ వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. ఈ మూవీ ఎడిటర్ మాట్లాడుతూ.. దీని ట్రైలర్ ఎన్నో ప్రశ్నలకు సమాధానమిచ్చేలా ఉంటుందని తెలిపారు. లవ్, ఎమోషన్, యాక్షన్.. ఇలా అన్ని అంశాలు ఉంటాయన్నారు. జనవరి 2న ఈ ట్రైలర్‌ను రాజమౌళి విడుదల చేయనున్నారు. ఇప్పటికే ఈ సినిమాలోని మూడు పాటలు మంచి ప్రేక్షకాదరణను సొంతం చేసుకున్నాయి. రామ్‌చరణ్ ఇందులో ద్విపాత్రాభినయం చేస్తున్నారు. రామ్‌నందన్ అనే యువ ఐఏఎస్ అధికారిగా కనిపించడంతో పాటు, తండ్రి అప్పన్న పాత్రనూ ఆయనే చేశారు. అంజలి, సముద్రఖని, సునీల్, శ్రీకాంత్, నాజర్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్న ఈ మూవీకి తమన్ సంగీతం అందించారు.రాజమౌళి - మహేశ్‌బాబు ప్రాజెక్ట్ ప్రారంభం..! ఈ సినిమా క్లైమాక్స్‌లో రామ్ చరణ్ నటనకు జాతీయ అవార్డు వస్తుందని ప్రముఖ దర్శకుడు సుకుమార్ అభిప్రాయపడ్డారు. చిరంజీవితో కలిసి 'గేమ్ ఛేంజర్' చూసినట్లు సుకుమార్ తెలిపారు. ఫస్ట్ రివ్యూ ఇస్తున్నా అంటూ కొన్ని ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. 'ఫస్ట్ హాఫ్ అద్భుతంగా ఉంది. ఇంటర్వెల్ బ్లాక్ బస్టర్. సెకండాఫ్‌లో ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్ చూస్తే ఒళ్లు జలదరిస్తుంది. శంకర్‌గారి సినిమాలు 'జెంటిల్‌మెన్', 'భారతీయుడు' చూసి ఎంత ఎంజాయ్ చేశానో అంతలా ఈ మూవీని కూడా ఆస్వాదించా' అని చెప్పారు.

# వైరల్ అవుతున్న 'డాకు మహారాజ్' పై నాగ వంశీ ట్వీట్





నందమూరి బాలకృష్ణ నటించిన యాక్షన్ డ్రామా 'డాకు మహారాజ్' కోసం హైప్ మరియు అంచనాలు రోజురోజుకు పెరుగుతూనే ఉన్నాయి. ఈ హై-బడ్జెట్ ఎంటర్‌టైనర్‌కి సంబంధించిన టీజర్‌లో బాలయ్య మునుపెన్నడూ చూడని అవతార్‌లో రాబిన్ హుడ్ లాంటి డకాయిట్‌గా చూపించారు. తమన్ స్వరపరిచిన డాకు మహారాజ్ పాటలు 'డాకు ది ఇంట్రో,' 'ది రేజ్ ఆఫ్ డాకు,' మరియు 'చిన్ని' పాటలకు అభిమానుల నుండి మంచి స్పందన వస్తోంది. డాకు మహారాజ్ స్కోర్ గురించి చిత్ర నిర్మాత నాగ వంశీ అర్ధరాత్రి చేసిన ట్వీట్ అభిమానులను థ్రిల్ చేసింది. నాగ వంశీ గత రాత్రి Xలో డాకు మహారాజ్ స్కోర్ ఒక్క మాటలో చెప్పాలంటే 'పిచ్చి' అని రాశాడు. జనవరి 12న థియేటర్లలో 'శివ తాండవం'కి మరింత భరోసా ఇస్తూ జీవితంలో ఒక్కసారైనా జరిగే అనుభవాన్ని తమన్ అందించారని వంశీ తెలిపారు. జనవరి 5న అమెరికాలో భారీ ప్రీ రిలీజ్ ఈవెంట్ జరగనుంది. డాకు మహారాజ్‌లో బాలీవుడ్ తారలు బాబీ డియోల్, ఊర్వశి రౌతేలా, శ్రద్ధా శ్రీనాథ్, ప్రగ్యా జైస్వాల్, చాందిని చౌదరి మరియు ఇతరులు ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. బాబీ కొల్లి దర్శకుడు కాగా, నాగ వంశీతో కలిసి సాయి సౌజన్య సంయుక్తంగా ఈ ప్రాజెక్ట్‌ను నిర్మించారు.

# పవన్ ఆర్థిక సాయం.. ఎమోషనల్ అయిన నటుడు ఫిష్ వెంకట్.. వీడియో వైరల్



ఆది సినిమాలో తొడగొట్టు చిన్న అనే డైలాగ్ తో పేరు తెచ్చుకున్న నటుడు ఫిష్ వెంకట్. తన కెరీర్లో ఇప్పటికే 100 కి పైగా సినిమాల్లో హాస్యనటుడిగా, విలన్ గా నటించారు.ఫిష్ వెంకట్ అనేక సినిమాల్లో తన కామెడీతో నవ్వులు పూయించారు. సినిమాల్లో బాగా ఎదిగిన ఫిష్ వెంకట్ ఇప్పుడు దయనీయ స్థితిలో ఉన్నాడు. ఒకప్పుడు చాలా మందికి దానం చేసిన ఫిష్ వెంకట్ ఇప్పుడు చాలా దుర్భర జీవితం గడుపుతున్నారు. ఇటీవల ఒక యూట్యూబ్ ఛానల్ ఫిష్ వెంకట్ ని ఇంటర్వ్యూ చేసింది. ఫిష్ వెంకట్ గుర్తుపట్టలేనంతగా మారిపోయాడు. అతని కుడి కాలు పూర్తిగా దెబ్బతింది. ప్రస్తుతం రాంనగర్ లోని తన ఇంట్లో ఫిష్ వెంకట్ దుర్భర జీవితాన్ని గడుపుతున్నాడు. ఫిష్ వెంకట్ తన బాధలను పంచుకుంటూ భావోద్వేగానికి గురయ్యాడు.ఈ విషయం తెలుసుకున్న టాలీవుడ్ స్టార్ హీరో, ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చలించిపోయారు. ప్రస్తుతం పవన్ ఈ రెండు రంగాల్లో కూడా బిజీగా ఉన్న సంగతి అందరికీ తెలిసిందే. అయితే పవన్ నిజ జీవితంలో ఎంతోమంది సినీ నటులకు ఎన్నోమార్లు ఆర్థిక సాయం చేసిన ఘటనలు చాలా ఉన్నాయి. అలాంటి పవన్ కళ్యాణ్ లేటెస్ట్ గా ఫిష్ వెంకట్ కి ఆర్థిక సాయం అందించిన ఘటన బయటకి వచ్చింది.గత కొన్నాళ్ల నుంచి ఫిష్ వెంకట్ కిడ్నీ సంబంధిత సమస్యలతో బాధ పడుతున్నారు. తన భార్య మాట విని పవన్ కళ్యాణ్ గారితో మాట్లాడితే మొత్తం కళ్యాణ్ గారు చూసుకుంటా అన్నారు.. వెంటనే ఆర్థిక సాయంగా రూ.2 లక్షలు తన కోసం జమ చేశారు. తనకు ఈ కష్టకాలంలో ఆదుకున్న పవన్ కళ్యాణ్, తన కుటుంబం బాగుండాలని కోరుకుంటున్నానని ఫిష్ వెంకట్ఎ మోషనల్ గా మాట్లాడిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.

# రోహిత్‌కు విశ్రాంతినిస్తారా? సిడ్నీ టెస్టులో కెప్టెన్‌గా జస్ప్రీత్ బుమ్రా?




బోర్డర్ - గావస్కర్ ట్రోఫీలో ఆస్ట్రేలియాతో చివరి టెస్టు భారత జట్టుకు అత్యంత కీలకం. సిరీస్‌ను కోల్పోకుండా ఉండాలంటే ఈ మ్యాచ్‌లో తప్పకుండా గెలవాల్సిందే.అయితే, కీలకమైన ఈ పోరుకు ముందు భారత జట్టు కూర్పు అత్యంత క్లిష్టంగా మారింది. ఏకంగా సారథి రోహిత్ శర్మకు విశ్రాంతి ఇస్తారనే కథనాలు వస్తున్నాయి. పేలవ ఫామ్‌తో సిరీస్‌లో నాణ్యమైన ఆటతీరు ప్రదర్శించని విషయం తెలిసిందే. దీంతో అతడిని విశ్రాంతి పేరుతో పక్కన పెడతారని తెలుస్తోంది. ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ కూడా రోహిత్ విషయంలో కఠినంగా ఉండనున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో రోహిత్ గైర్హాజరీలో మరోసారి భారత జట్టును జస్ప్రీత్ బుమ్రానే నడిపించనున్నాడు. ఇప్పుడు జట్టుకు అతడే వైస్ కెప్టెన్. అంతేకాకుండా, పెర్త్ టెస్టులో బుమ్రా నాయకత్వంలోనే టీమ్‌ఇండియా ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే.రోహిత్‌కు విశ్రాంతి ఇచ్చి గత మ్యాచ్‌లో ఆడని శుభ్‌మన్ గిల్‌కు ఛాన్స్ ఇవ్వడం ఖాయంగానే కనిపిస్తోందని కథనాలు వస్తున్నాయి. అప్పుడు యశస్వి జైస్వాల్‌తో కలిసి కేఎల్ రాహుల్ ఇన్నింగ్స్‌ను ప్రారంభిస్తాడు. మెల్‌బోర్న్ మ్యాచ్‌లో రోహిత్ ఓపెనర్‌గా రావడంతో కేఎల్ వన్‌డౌన్‌కు మారాడు. ఈ సిరీస్‌లో ఓపెనర్‌గా విజయవంతమైన కేఎల్.. వన్‌డౌన్‌లో మాత్రం విఫలమయ్యాడు. ఇప్పుడు మళ్లీ తనకిష్టమైన ప్లేస్‌కు రావొచ్చు. అలాగే ఈ సిరీస్‌లో తన స్థాయి ప్రదర్శన ఇవ్వడంలో విఫలమైన రిషభ్ పంత్‌నూ పక్కన పెట్టేయనున్నట్లు తెలుస్తోంది. అతడికి బదులు ధ్రువ్ జురెల్‌ను తీసుకొనేందుకు మేనేజ్‌మెంట్ భావిస్తున్నట్లు సమాచారం. పెద్దగా ప్రభావం చూపని ఆకాశ్ దీప్ స్థానంలోనూ యువ పేసర్ ప్రసిధ్ కృష్ణకు ఛాన్స్ దక్కనుంది. ఆకాశ్ దీప్ గాయం కారణంగా వైదొలిగినట్లు ఇప్పటికే ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ వెల్లడించాడు.ఆసీస్ గడ్డపై బోర్డర్ - గావస్కర్ ట్రోఫీని హ్యాట్రిక్ కొట్టాలనే లక్ష్యంతో భారత్ అడుగు పెట్టింది. తొలి మ్యాచ్‌లోనే గెలిచి పర్యటనను ఘనంగా ప్రారంభించింది. ఇక గులాబీ టెస్టులో ఘోర ఓటమితో ఇబ్బంది పడింది. ఆ తర్వాత గబ్బా టెస్టులో భారత పోరాటానికి వరుణుడు కలిసొచ్చాడు. డ్రాతో సరిపెట్టుకోగలిగాం. కానీ బాక్సింగ్ డే టెస్టులో మాత్రం ఒకరిద్దరు మినహా.. మిగతా బ్యాటర్లు చేతులెత్తేయడంతో పరాభవం ఎదురైంది. దీంతో 2-1 ఆధిక్యంలోకి ఆసీస్ కొనసాగుతోంది. ఇప్పుడు సిడ్నీలో విజయం సాధించకపోతే సిరీస్ ఓటమితోపాటు ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ ఆశలు కూడా గల్లంతు కావడం ఖాయం.

# విరాట్ - రోహిత్ పేలవ ఫామ్.. ఛాంపియన్స్ ట్రోఫీలో కనిపించదు: వాట్సన్



ఆస్ట్రేలియాతో టెస్టు సిరీస్‌లో భారత్ స్టార్ ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ పేలవ ఫామ్‌తో సతమతమవుతున్నారు. కోహ్లీతో పోలిస్తే రోహిత్ మరింత దారుణమైన ప్రదర్శనతో విమర్శలు ఎదుర్కొంటున్నాడు. సిడ్నీ వేదికగా ఆసీస్‌తో చివరి టెస్టు మ్యాచ్‌ను టీమ్‌ఇండియా శుక్రవారం నుంచి ఆడనుంది. ఇది ముగిశాక.. ఇంగ్లండ్‌తో మూడు వన్డేల సిరీస్‌లో భారత్ తలపడనుంది. ఈ సిరీస్ నుంచి రోహిత్ - విరాట్‌కు విశ్రాంతి ఇస్తారని బీసీసీఐ వర్గాలు చెబుతున్నాయి ఆ తర్వాత నేరుగా టీమ్‌ఇండియా ఛాంపియన్స్ ట్రోఫీ బరిలోకి దిగనుంది. ఈ క్రమంలో భారత సీనియర్ ప్లేయర్ల ఫామ్‌పై ఆసీస్ మాజీ కెప్టెన్ షేన్ వాట్సన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ప్రస్తుతం అతడు ఐసీసీ అంబాసిడర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీ కోసం పాకిస్థాన్‌కు వెళ్లేందుకు అంగీకరిస్తే బాగుండేదని వాట్సన్ వ్యాఖ్యానించాడు. "ఇప్పుడు విరాట్, రోహిత్ టెస్టు ఫామ్ ఆందోళనకరంగానే ఉంది. అయినంతమాత్రాన వారిద్దరిని తక్కువగా అంచనా వేయకూడదు. వన్డే ఫార్మాట్‌కొచ్చేసరికి పరిస్థితి వేరుగా ఉంటుంది. దుబాయ్‌లో ఆడతారు. అక్కడ పిచ్‌లు బ్యాటింగ్‌కు అనుకూలం. వన్డేల్లో మరింత స్వేచ్ఛగా ఆడతారు. మరీ ముఖ్యంగా విరాట్ కోహ్లీ అత్యంత ప్రమాదకారి. అన్ని ఫార్మాట్లలోనూ అతడు మాస్టర్. అతడి గణాంకాలను చూస్తేనే అర్థమవుతుంది. మనస్సును నియంత్రణలో ఉంచుకుని ఆడతాడు. మరోసారి ఛాంపియన్స్ ట్రోఫీలో కోహ్లీ ఆటను చూసేందుకు ఆసక్తిగా ఎదురు చూస్తున్నా. రోహిత్ ఆటేంటో వన్డే ప్రపంచ కప్‌లో చూశాం. ప్రత్యర్థి నుంచి మ్యాచ్‌ను వేగంగా లాగేసేందుకు ప్రయత్నిస్తాడు" అని వాట్సన్ తెలిపాడు."ఐసీసీ ఈవెంట్లలో భారత్, పాకిస్థాన్ జట్ల మధ్య పోరు కోసం ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తారు. ఎవరూ మిస్ కావాలని కోరుకోరు. అయితే, పాకిస్థాన్‌కు భారత్ వెళ్లకూడదని నిర్ణయించుకోవడంతో చూడలేకపోతామని చాలా మంది బాధపడ్డారు. చివరికి హైబ్రిడ్ మోడల్‌కు పాక్ అంగీకరించడంతో ఫ్యాన్స్ ఖుషీ అయ్యారు. క్రికెట్ ప్రపంచంలో ఇదే అతిపెద్ద మ్యాచ్ అనడంలో ఎలాంటి సందేహం లేదు" అని వ్యాఖ్యానించాడు. ఛాంపియన్స్ ట్రోఫీ ఫిబ్రవరి 19 నుంచి ప్రారంభం కానుంది.

# ఏం చేస్తారో ఏమో.. స్పిన్నర్లపైనే దృష్టి..!



బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో భారత్‌కు విషమ పరీక్షగా భావించే చివరి టెస్ట్ రేపటి నుంచి ప్రారంభం కానుంది.ఆడిన 13 మ్యాచ్‌ల్లో ఒక్క విజయం (1978) మినహా ఐదు డ్రాలు.. ఏడు ఓటములే ఉన్నాయి. తాజాగా బీజీటీలో పరువు కాపాడుకోవాలంటే భారత్ ఈ మ్యాచ్ గెలిచి తీరాల్సిన పరిస్థితి నెలకొంది. స్పిన్నర్లకు అనుకూలంగా ఉండే మనవాళ్లు ఎలా రాణిస్తారో అన్న టెన్షన్ ఉంది. ఇప్పటికే జట్టులో ఉన్న స్పిన్నర్లు కూడా ఘోరంగా విఫలమయ్యారు. మొత్తం నాలుగు టెస్టుల్లో కలిపి కేవలం 7 వికెట్లు మాత్రమే సాధించారు. వీరిలో నాలుగో టెస్ట్‌లో జడ్డూ తీసిన 78 పరుగులకు 3 వికెట్లే అత్యధికం. ఈ నేపథ్యంలో సిడ్నీ మైదానంలో ఏ రకంగా ఆడతారనేది ఇప్పుడు భారత్‌కు టెన్షన్‌గా మారింది. జడ్డూ, సుందర్‌పైనే ఇప్పుడు జట్టు ఆధారపడింది.

ఈ పిచ్‌పై భారత్ తరఫున కుంబ్లే 2003-04లో తీసిన 12 వికెట్లే అత్యధిక రికార్డు. నాటి మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో 8/141, రెండో ఇన్నింగ్స్‌లో 4/138 సాధించాడు.తాజాగా స్టార్ స్పిన్నర్ అశ్విన్ రిటైర్మెంట్‌తో భారత్ స్పిన్ దళానికి జడేజానే పెద్దదిక్కుగా మారాడు. 2019లో కుల్దీప్ యాదవ్ ఈ వికెట్‌పై ఐదు వికెట్లు సాధించాడు.కానీ, ఈ సారి సిరీస్‌లో అతడికి స్థానం దక్కలేదు.నెలకొల్పారు. భారత్‌పై ఇదే త్రిశతక భాగస్వామ్యం.